

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com




హైదరాబాద్ | బుధవారం 3-3-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 181 | పేజీలు:4 | వెల: రూ.1/-

# కరోనా కట్టడిలో తెలంగాణ సర్కార్ బెటర్

### కేంద్రాన్ని హెచ్చరించింది కూడా సీఎం కెసిఆరే
### గాంధీలో మీడియాతో మంత్రి ఈటెల రాజేందర్

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో కరోనా మహమ్మారిని కట్టడి చేయడంలో ప్రభుత్వం అనుసరించిన విధానాలు సత్ఫలితాలు ఇచ్చాయని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. కరోనా కట్టడికి ఎన్నో కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వం తీసుకుందని.. విమానాలు, రైళ్లను ఆపమని మొదటగా చెప్పింది మన ముఖ్యమంత్రి కేసీఆరే అని గుర్తు చేశారు. మొదటగా లాక్‌డౌన్ చేసి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అనేక రాష్ట్రాలు సెకండ్ వేవ్ తో బాధ పడుతున్నాయని.. కానీ కరోనాను మనం కట్టడి చేయగలిగామని తెలిపారు. మంగళవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గాంధీలో వ్యాక్సిన్ తీసుకోగా.. మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది దుబాయి నుంచి వచ్చిన ఒకరికి మార్చి 2న కరోనా పాజిటివ్ వచ్చిందని తెలిపారు. అప్పుడు అనేక రకాల సందేహాలు, అనుమానాలు తలెత్తాయని, గాంధీ హాస్పిటల్‌లో అన్ని రకాల సిబ్బంది ఆత్మవిశ్వాసంతో పని చేశారన్నారు.

35వేలకుపైగా కొవిడ్ పేషెంట్స్ గాంధీలో చికిత్స పొందారని, 7వేల మందికిపైగా అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న వారికి చికిత్స అందజేశామని అన్నారు. అత్యధికంగా కొవిడ్ పేషెంట్ల డెలివరీ సైతం ఇక్కడే జరిగిందన్నారు. 7వేల కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ చేశామని చెప్పారు. వైద్యులు, సిబ్బంది ప్రాణాలకు తెగించి కర్తవ్య నిర్వహణలో పాల్గొన్నారని కొనియాడారు. వారి సేవలను గుర్తించి సన్మానం కూడా చేస్తున్నామన్నారు. కరోనా కట్టడికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. వైరస్ నియంత్రణలో మొదటగా సీఎం కేసీఆర్ లాక్‌డౌన్ విధించి ఆదర్శంగా నిలిచారన్నారు. అలాగే విమానాలను, రైళ్ల రాకపోకలు నిలిపివేయాలని కేంద్రానికి సూచించి నట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అనేక రాష్ట్రాలు సెకండ్ వేవ్‌తో బాధపడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఇబ్బందులు తలెత్తలేదన్నారు. అందరికి వ్యాక్సిన్ ఇచ్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, త్వరలోనే వందల సంఖ్యలో వ్యాక్సిన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రాణాలకు తెగించి వైద్యులు కర్తవ్యం నిర్వహిం చారని.. వారి సేవలను గుర్తించి సన్మానం కూడా చేస్తున్నామని తెలిపారు.అందరికి వ్యాక్సిన్ ఇచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని... వందల సంఖ్యలో వ్యాక్సిన్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మొదటి కేసు వచ్చినప్పుడు ఎంతో భయపడ్డామన్నారు. డాక్టర్లు, హెల్త్ సిబ్బంది కృషితో వైరస్ భారినుంచి బయటపడ్డామన్నారు. గాంధీలోనే 35వేల మందికి ట్రీట్మెంట్ ఇచ్చామన్నారు ఈటల. కరోనా సెకండ్ వేవ్ భయం మన రాష్ట్రానికి లేదన్నారు.

# సర్జికల్ స్ట్రయిక్స్‌పై ఎంఐఎం ఎంపి అసద్ సీరియస్

### ముందు బిజెపి పాలిత రాష్ట్రాల్లో చేయాలని సూచన

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): ఎంఐఎం ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ఎంఐఎం ఉన్నంత వరకు ఓల్డ్ సిటీలో బీజేపీకి మనుగడ ఉండదన్నారు. బల్దియా ఎన్నికల్లో గెలిస్తే ఓల్డ్ సిటీపై సర్జికల్ స్ట్రయిక్ చేస్తా అన్నారు. ముందు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సర్జికల్ స్ట్రైక్ చేయండని సూచించారు.

అహ్మదాబాద్, ఉత్తర ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో కనీస సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. బల్దియా ఎన్నికల్లో ఎంఐఎంను ఓడించటానికి ఓల్డ్ సిటీలో యూపీ సీఎం, బీజేపీ టీమ్ అంతా దిగిందని ఎద్దేవా చేశారు.

ఎంత మంది వచ్చినా.. ఎవరు వచ్చినా ఓల్డ్ సిటీలో ఎంఐఎంకు తిరుగులేదన్నారు. బీజేపీ పప్పులు ఓల్డ్ సిటీలో ఉడకవన్నారు. ఓల్డ్ సిటీ అంటే ఎంఐఎం అడ్డా అని... భయపెడితే ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరన్నారు.

# 4న యాదాద్రి పర్యటనకు సీఎం కెసిఆర్

### తుదిదశకు చేరుకున్న పనుల పరిశీలన

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): ఈ నెల 4న ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి క్షేత్రాన్ని సందర్శించనున్నారు. ఆలయ పనులు పూర్తి కావస్తున్న క్రమంలో ఆయన పర్యటించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని సమాచారం. ప్రధానాలయంతో పాటు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న పుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణకట్ట నిర్మాణంతో పాటు వీవీఐపీల విడిది కోసం నిర్మిస్తున్న ప్రెసిడెన్షియల్ సూట్ తుదిమెరుగుల పనులను వీక్షించనున్నారు. ఆర్టీసీ బస్ టెర్మినల్, డిపోలను నిర్మించనున్న స్థలాలు పరిశీలించే అవకాశం ఉంది. ఆలయ నిర్మాణ పనుల పురోగతిని సీఎం కేసీఆర్ సమీక్షించి, నిర్మాణ పనులపై అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. సీఎం కేసీఆర్ క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన అనంతరం లక్ష్మీనృసింహస్వామి ఆలయ ఉద్ఘాటన ముహూర్తం నిశ్చయ జరుగనున్నట్లు యాడా భావిస్తోంది.

# కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న కిషన్ రెడ్డి

### ఎవరూ భయపడాల్సిన పనిలేదన్న మంత్రి

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): కేంద్ర హోంశాఖ సహాయమంత్రి జీ కిషన్ రెడ్డి మంగళవారం కోవిడ్ టీకా వేయించుకున్నారు. హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానాలో ఆయన తొలి డోసు టీకా తీసుకున్నారు. 60 ఏళ్లు దాటిన వారికి దేశవ్యాప్తంగా ఉచిత టీకా పంపిణీ జరుగుతున్న విషయం తెలిసిందే. దీర్ఘకాల వ్యాధులు ఉన్న 45 ఏళ్లు దాటిన వారికి కూడా కోవిడ్ టీకా ఇస్తున్నారు. కోవిన్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న వారికి ప్రభుత్వ దవాఖానల్లో టీకాలు ఇస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి టీకా తీసుకునే సమయంలో తెలంగాణ మంత్రి ఈటెల రాజేందర్ కూడా అక్కడే ఉన్నారు. హైదరాబాద్‌లోని భారత్‌బ యోటెక్ సంస్థ రూపొందించిన కోవాగ్జిన్ టీకాను ఆయన వేయించుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూకరోనా వ్యాక్సిన్ తీసుకునేందుకు ఎవరూ భయపడవద్దని తెలిపారు. రెండవ దశ వ్యాక్సినేషన్ నిన్న ప్రారంభం అయ్యిందని...నిన్న ప్రధాని కూడా తీసుకున్నారని తెలిపారు. 60 ఏళ్ళు పైబడిన వారు, 45 ఏళ్ల పైబడిన దీర్ఘకాలిక వ్యాధుల వారికి వ్యాక్సిన్ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. కోవిన్ యాప్‌లో రిజిస్ట్రేషన్ ఉంటుందని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసు కోవచ్చన్నారు. ప్రభుత్వ సెంటర్స్‌లో ఉచితంగా వ్యాక్సిన్ వేసుకోవచ్చని, ప్రైవేట్‌లో డోస్ రూ.250 ఉంటుందన్నారు. 250 రూపాయిలు మించి ఇవ్వవద్దని స్పష్టం చేశారు. రూ.250 మించి హాస్పిటల్స్ కూడా తీసుకోకూడదని ఆయన ఆదేశించారు. దేశ వ్యాప్తంగా 10 వేల కేంద్రాలలో వ్యాక్సినేషన్ ప్రారంభమైందని తెలిపారు. ప్రభుత్వ కేంద్రాలను 20 వేలకు పెంచుతామన్నారు. రాష్ట్రంలో 91 కేంద్రాలలో వ్యాక్సిన్ ప్రారంభించామని చెప్పారు. మంత్రి ఈటల కూడా గాంధీ టీం సంవత్సరం నుంచి నుంచి చాలా కష్టపడిందంటూ...గాంధీ టీమ్‌కు సెల్యూట్ చేశారు. మీ పని ఫలితాలు కనిపిస్తున్నాయని అంటూ కిషన్‌రెడ్డి కొనియాడారు.

వ్యాక్సిన్ తీసుకున్నారన్నారు. కోవిడ్ వ్యాక్సిన్ ఫలితాలు కనిపిస్తున్నా యని అన్నారు. ఈ రోజే మొదటి కేస్ నమోదైందని తెలిపారు.



# కరోనా కష్టంలో డాక్టర్ల సేవలు అమోఘం

### వారి సేవలను ఎంతగా కొనియాడినా తక్కువే
### 35కోట్లతో గాంధీని ఆధునీకరించబోతున్నాం: ఈటెల

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): కొవిడ్ సమయంలో డాక్టర్లు జీతాల కోసం పని చేయలేదని.. ఒక సేవా దృక్పథంతో పని చేశారని మంత్రి ఈటెల రాజేందర్ అభినందించారు. వారిని ఎన్నిరకాలుగా




పొగిడినా తక్కువేనని అన్నారు. వారి సేవా నిరతికి ఎంత చేసినా తక్కువేనని అన్నారు. దేశంలో రాష్ట్ర గౌరవాన్ని చిత్రపటంలో నిలబెట్టింది తమరే అని కొనియాడారు. డాక్టర్ల కష్టాలను, బాధలను ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు. మంగళవారం గాంధీకి వచ్చిన ఆయన మీడియాతో మంత్రి మాట్లాడుతూ... డాక్టర్లను ప్రజలు గుర్తించి గుండెల్లో పెట్టుకునే రోజులు వచ్చాయన్నారు. ప్రైవేటు హాస్పిటల్‌లు మూతపడినా ప్రజలకు సేవ చేసేవి ప్రభుత్వ ఆస్పత్రులు మాత్రమే అని గుర్తించారని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్‌ల పైన ఉన్న ఒక నిర్లక్ష్య భావన పోయి ప్రజల్లో తమ డాక్టర్లు అనే భావన వచ్చిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రులకు మరింత పేరు ఉండాలని ఆకాంక్షించారు. ఆరోగ్యానికి కేంద్రంగా గాంధీ మారబోతోందని తెలిపారు. గాంధీ హాస్పిటల్‌లో కొత్తగా రూ.35 కోట్లతో అధునాతన సౌకర్యాలు రూపొంది స్తున్నామని చెప్పారు. తెలంగాణలో కరోనా పాజిటివ్ కేసు నమోదై నేటికి ఏడాది పూర్తి చేసుకుందని...ఈ 365 రోజుల కాలంలో కదిలిస్తే కన్నీళ్లే వచ్చే విధంగా సిబ్బంది సేవ చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రానికి కోవిడ్ కేసు వచ్చే ముందు ఇతర దేశాల్లో ఎంతో సివియర్‌గా ఉందని చెప్పారు. ఆ సమయంలో కోవిడ్ ఇండియాకి వస్తే శవాల గుట్టలే ఉంటాయని అనుకున్నారు... కానీ ఇక్కడి ప్రభుత్వాలు తీసుకున్న చర్యలతో త్వరగా కట్టడి చేశామని అన్నారు. వైద్యరంగం ఎంతగానో పురోగమించినా కరోనాతో ఎంతో వేదన అనుభవించామని మంత్రి గుర్తుచేశారు. యూపీ, బీహార్ లాంటి రాష్ట్రాల్లో డాక్టర్లు లేని పరిస్థితి ఉందన్నారు. డెడ్‌బాడీ తీసుకుపోవడానికి రాకపోతే తామే ఖననం చేశామన్నారు. సైన్స్, విజ్ఞానం ఉన్నప్పటికీ అనుభవం పాఠాలు నేర్పుతుందని అన్నారు. కరోనా అందరికీ అలా ఎన్నో అనుభవాలు నేర్పించిందని....రేపటి భవిష్యత్‌కి ఈ అనుభవాలు ఒక పునాది అని మంత్రి ఈటెల పేర్కొన్నారు.

# ఉద్యోగాల భర్తీ చేపట్టండి

### టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం వద్ద బీజేపీ యువ మోర్చా ధర్నా

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): నగరంలోని టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం వద్ద బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన మెరుపు ధర్నా ఉద్రిక్తంగా మారింది. తెలంగాణలో ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని చెల్లించాలని యువ మోర్చా డిమాండ్ చేస్తోంది. బీజేపీ కార్యాలయం నుంచి టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరిన యువ మోర్చా సభ్యులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో బీజేవైఎం కార్యకర్తలు వాగ్వివాదానికి దిగారు. వెంటనే వారిని అరెస్ట్ చేసిన పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

# పాలసీదారులకు సమగ్ర సమాచారం అందచేయాలి

### ఆరోగ్య బీమా పాలసీ గురించి ప్రాథమిక సమాచారాన్ని తెలపాలి
### ఇన్సూరెన్స్ సంస్థలకు ఐఆర్‌డీఏఐ నూతన నిబంధనలు జారీ

న్యూఢిల్లీ,మార్చి2(ఆర్ఎన్ఎ): దేశంలోని ఇన్సూరెన్స్ సంస్థలకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఐఆర్‌డీఏఐ నూతన నిబంధనలు జారీచేసింది. పాలసీదారులతో సంబంధాల కొనసాగించాలని, ప్రామాణిక పద్ధతిలో సమాచారం అందించడానికి పాలసీదారులకు నిర్దిష్ట వ్యవధిలో నోటీసులు పంపించాలని తాజా నిబంధనల్లో సూచించింది.

పాలసీదారులకు బీమా సంస్థలు.. ఆరోగ్య బీమా కవరేజీకి సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని పేర్కొన్నది. బీమాసంస్థలు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ చర్యలు ప్రారంభించాలని సర్క్యులర్ లో ఐఆర్‌డీఏఐ సూచించింది. నూతన నిబంధనలను పూర్తిస్థాయిలో అమల్లోకి తేవడానికి ఇన్సూరెన్స్ కంపెనీలకు 2021 జూన్ 1 వరకు గడువు ఇచ్చింది. అన్ని ఆరోగ్యబీమా పాలసీలకు తమ తాజా నిబంధనలు వర్తిస్తాయని తెలిపింది. ఐఆర్‌డీఏఐ నిబంధనలు ఈ విధంగా ఉన్నాయి. పాలసీ సర్వీసింగ్‌లో భాగంగా, బీమా సంస్థలు ఆరోగ్య బీమా పాలసీ గురించి ప్రాథమిక సమాచారాన్ని పాలసీదారులకు తెలియజేయాలి.

వాటిలో పాలసీ సంఖ్య, అందుబాటులో ఉన్న మొత్తం బీమా, కవరేజీ పరిధి, పాలసీ పరిధిలో ఉన్న బీమా వ్యక్తుల సంఖ్య, పాలసీ వ్యవధి, సెటిల్ చేసిన ÷-లకెయిమ్‌ల మొత్తం, మిగతా బీమా హామీ, బోనస్ ఏదైనా ఉంటే దాని వివరాలు పాలసీదారునికి అందించాలి. సమాచారం పునరుద్ధరణ, ప్రీమియం చెల్లింపు వ్యవధి, పునరుద్ధరణకు చెల్లించాల్సిన ప్రీమియం మొత్తం, గ్రేస్ పీరియడ్, సంప్రదింపు వివరాలు, బీమా సంస్థ, పాలసీదారు సంబంధిత సేవ, టోల్ ఫ్రీ నంబర్ లేదా ఇ-మెయిల్ ఐడీ వంటివి చేర్చాలి. పాలసీదారులకు సంవత్సరానికి రెండుసార్లు సమాచారం ఇవ్వాలి. అంటే పాలసీ జారీచేసిన ఆరు నెలల తరువాత, పునరుద్ధరణ గడువు తేదీకి కనీసం ఒక నెల ముందు ఈ వివరాలు తెలియజేయాలి. అయితే మల్టీ ఇయర్ పాలసీ విషయంలో, పాలసీ జారీ చేసిన తేదీ నుంచి ఆరు నెలల వ్యవధిలో సమాచారాన్ని పంచుకోవచ్చు.

ఆరోగ్య బీమా పాలసీ కింద ఏదైనా ÷-లకెయిమ్ పరిష్కారం అయిన సందర్భంలో, బీమా మొత్తానికి సంబంధించిన వివరాలతో పాటు అందుబాటులో ఉన్న సంచిత బోనస్ ఏదైనా ఉంటే పాలసీదారునికి తెలియజేయాలి. ÷-లకెయిమ్‌ను పరిష్కరించిన 15 రోజుల్లోపు పాలసీదారులకు సమాచారం ఇవ్వాలి. ఐఆర్‌డీఏఐ సర్క్యులర్ ప్రకారం బీమా సంస్థ పాలసీదారునికి సమాచారం తెలియజేయడానికి ఏదైనా కమ్యూనికేషన్ పద్ధతిని ఎంచుకోవచ్చు.

# పెట్రో ధరలపై పన్నులు తగ్గించే యోచన

### ప్రజల్లో వ్యతిరేకతతో ఆలోచనలో కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి2(ఆర్ఎన్ఎ): పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకూ పెరుగుతూ పోతుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే కేంద్రంపై తీవ్ర వ్యతిరేకత కూడా వస్తోంది.

ఓ వైపు పెట్రో ధరలు, మరోవైపు గ్యాస్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. ఇంతటితో ఇవి ఆగుతాయన్న పరిస్థితి కనిపించడం లేదు. దీంతో వినియోగదారులకు ఊరట కలిగించే యోచనలో కేంద్రం ఉన్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ రెండింటిపై ఎక్సైజ్ సుంకం తగ్గించే ఆలోచనలో కేంద్రం ఉందని చెబుతున్నారు. 'ధరల స్థిరీకరణకు మార్గాలు అన్వేషించనున్నాం.

మార్చి మధ్యలో దీనిపై దృష్టి సారిస్తాం' అని ఇప్పటికే సూచనప్రాయంగా వెల్లడించారు. పన్నులు తగ్గించడానికి ముందు ఆయిల్ ధరలు నిలకడగా ఉండేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు

. క్రూడాయిల్ ధరలు పెరిగినా తిరిగి పన్ను స్ట్రక్చర్ మార్చునవసరం లేకుండా చూసేందుకు కసరత్తు చేస్తోందని చెప్పారు. కాగా, గత కొద్ది వారాలుగా పెట్రోల్, డీజిల్ ధరలు ఎన్నడూ లేనంతగా పెరుగుతూ పోతున్నాయి. గత 12 నెలల్లో ప్రభుత్వం ఇంధనంపై రెండుసార్లు పన్నులు పెంచింది. రోజువారీ పెరుగుదలతో దేశ వ్యాప్తంగా పలు నగరాల్లో లీటర్ పెట్రోల్ రూ.100కు చేరుతోంది.

దీంతో ఆర్థిక మంత్రిత్వ శాఖ పలు రాష్ట్రాలు, చమురు కంపెనీలతో మంతనాలు సాగిస్తోందని చెబుతున్నారు. ప్రభుత్వ ఆదాయంపై పెద్దగా ప్రభావం పడకుండా చూసుకుంటూ, వినియోగదారులపై పన్ను భారం తగ్గించేందుకు చమురు మంత్రిత్వ శాఖ మార్గాలు అన్వేషిస్తోంది.

# సిద్ధివినాయక ఆలయానికి పోటెత్తిన భక్తులు

### -కరోనాతో బయటనుంచే భక్తులకు అనుమతి

ముంబై,మార్చి2(ఆర్ఎన్ఎ): ముంబయిలోని సిద్ది వినాయక ఆలయంలో భక్తులు బారులు తీరారు. గణేశిష్ అంగారక చతుర్థి సందర్భంగా భక్తులు పెద్దయెత్తున భక్తులు ఆలయానికి వచ్చారు. అయితే ముంబయిలో కరోనా కారణంగా కఠిన ఆంక్షలు ఉన్నాయి. దీంతో ఆఫ్ లైన్ దర్శనానికి అనుమతివ్వడంలేదు. ముందుగా బుక్ చేసుకున్నవారికి మాత్రమే దర్శనం అనుమతిస్తున్నారు. దాంతో చాలామంది భక్తులు ఆలయం బయట్నుంచే దండం పెట్టుకుని వెళ్లిపోతున్నారు. గణేశిష్ అంగార్కీ చతుర్థి సందర్భంగా మంగళవారం భక్తులు ముంబైలోని సిద్ధివినాయక దేవాలయం బయట నుంచే పూజలు చేశారు.మహారాష్ట్రలో కరోనా విస్తరిస్తున్న నేపథ్యంలో సిద్ధివినాయక దేవాలయంలోకి క్యూఆర్ కోడ్ ఉన్న ఎంట్రీపాస్ లు పరిమితంగా ఇచ్చి కొందరినే అనుమతించారు. కరోనా కేసులు పెరుగుతుండటంతో కొవిడ్ మార్గదర్శకాలను అమలు చేయడంతో భక్తులు ఆలయం బయట రోడ్డుపై నిలబడి పూజలు చేశారు. కరోనా భయంతో భక్తులు దేవాలయం లోపలకు వెళ్లకుండా రోడ్డుపై నిలబడి దేవుడికి దండం పెట్టారు.మహారాష్ట్రలో కొత్తగా 6,397 కరోనా కేసులు నమదు అయ్యాయి. గడచిన 24 గంటల్లో కరోనాతో 30 మంది మరణించారు.

## చరిత్రలో నేటినిజం



కం॥ యోజన లెక్కలచే - పలు ప్ర
యోజనములు గూర్చు శీల సూర్తి వగతిలో
శ్రీ జెంషెడ్జీ టాటా
నాజూకుగ మలచినాడు నవభారతమున !!

(మార్చి 3 :పారిశ్రామికవేత్త జంషెడ్జీ టాటా జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210



# ఏపిలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల అభివృద్ధి

### 2023 నాటికి వాణిజ్య కార్యక్రమాలు ప్రారంభం
### అదనంగా 100 మిలియన్ టన్నుల కార్గో రవాణాకు అవకాశం
### దేశంలోని ఎగుమతుల్లో ఏపీ వాటా 4 శాతం
### మారిటైమ్ ఇండియా సమ్మిట్ 2021లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్
### సమ్మిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

అమరావతి/న్యూఢిల్లీ, మార్చి2(ఆంఎన్ఎ): దేశంలో రెండో అతిపెద్ద తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్-2020లో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో నిలిచిందని సీఎం జగన్ పేర్కొన్నారు. దేశంలోని ఎగుమతుల్లో ఏపీ వాటా 4 శాతమని.. 2030 నాటికి దేశ ఎగుమతుల్లో రాష్ట్రం వాటా 10 శాతానికి పెంచటం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మారిటైమ్ ఇండియా సమ్మిట్ 2021లో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ.. రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడుల్లో గ్రీన్ ఫీల్డ్ పోర్టుల అభివృద్ధి జరుగుతోందని... 2023 నాటికి వాణిజ్య కార్యక్రమాలు ప్రారంభం అవుతాయన్నారు. వీటి ద్వారా అదనంగా 100 మిలియన్ టన్నుల కార్గో రవాణాకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పరిశ్రమలకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. మారిటైమ్ ఇండియా-2021 సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం ప్రారంభించారు. అనంతరం మారిటైమ్ ఇండియా విజన్- 2030 ఈ-బుక్‌ను ప్రధాని ఆవిష్కరిం చారు. దేశంలోని పోర్టు ప్రాజెక్టుల కోసం 2035 నాటికి ఆరు లక్షల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. సముద్ర సంబంధిత రంగాల్లో శుద్ధ ఇంధన వనరులపై దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.




నీటి మార్గాలను డెవలప్ చేయనున్నామని, పోర్ట్ ఆధారిత ప్రాజెక్టుల్లో లైట్‌హౌజ్‌ల చుట్టూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయనున్నట్లు ప్రధాని తెలిపారు. ఇండియా పోర్టులు, షిప్‌యార్డులు, సముద్రమార్గాలపై పెట్టుబడులు పెట్టాలని ఆయన అంతర్జాతీయ ఇన్వెస్టర్లను కోరారు. 82 బిలియన్ల డాలర్లు అంటే ఆరు లక్షల కోట్ల ఖర్చుతో 574 ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు ప్రధాని తెలిపారు. 23 జలమార్గాలను 2030 నాటికి వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.

ప్రారంభోత్సవ సమావేశంలో వర్చువల్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, గుజరాత్ సీఎం విజయ్ రూపాని, ఫిక్కీ ప్రతినిధులు, వివిధ దేశాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రష్యా, అమెరికా, డెన్మార్క్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఖతార్ తదితర దేశాలు ఈ సదస్సులో పాల్గొంటున్నాయి. 4వ తేదీ వరకు మారిటైమ్ ఇండియా సదస్సు జరగనుంది. కాగా, సదస్సులో పాల్గొనేందుకు మంచి స్పందన కనిపిస్తోందని ఇప్పటి వరకు రూ.1.70 లక్షల రిజిస్ట్రేషన్లు నమోదైనట్టు కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.పోర్టులు, షిప్పింగ్, జల మార్గాల శాఖ రూ.3.39 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి అవగాహన ఒప్పందాలను రూపొందించే పనిలో ఉందని కేంద్రం ఓ ప్రకటన విడుదల చేసింది.

# కరోనాను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇచ్చిన వ్యాక్సిన్ !

నేటి నిజం

బుధవారం 3-3-2021

దేశంలో కరోనా మహమ్మారి పీడ విరుగడ కాకున్నా..దాన్ని ఎదుర్కొనే ధైర్యం మాత్రం ప్రజల్లో వచ్చింది. దీనికితోడు చైనా విసిరిన ఈ సవాల్‌ను మన శాస్త్రవేత్తలు అలవోకగా స్వీకరించి కరోనాకు వ్యాక్సిన్ కనుగొనడం మరో బృహత్తర కార్యంగా చూడాలి. ఈ లెక్కన ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొంటామని మనదేశం ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం ప్రోత్సహిస్తే సవాళ్లకు వ్యాక్సిన్ రూపంలో సమాధానం చెప్పగలిగే స్థాయికి చేరుకోవడం భారత్ సాధించిన అతిపెద్ద విజయంగా చెప్పుకోవాలి. చైనా కుట్రలను ప్రపంచం గుర్తించింది. భారత్ సత్తాను మెచ్చుకుంది. కుట్రలకు ఎలా సమాధానం చెప్పాలో చూశాం. ఇప్పటికైనా చైనా తన కుట్రల నుంచి బయటకు రాకపోతే ప్రపంచం మరింతగా ఈసడించుకునే దుస్థితిలో పడిపోగలదు. తనకెంతటి సైనికసత్తా ఉన్నా అది పనిచేయదని గుర్తుంచుకుంటే మంచది. ఇకపోతే ఏడాది క్రితం మనదేశంలోకి ప్రవేశించిన కరోనా..మనల్ని ఎంతగా ఇబ్బంది పెట్టినా ప్రజల మనో నిబ్బరం కూడా బాగా పనిచేసింది. అలాగే ఏడాదిలోగా శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ అభివృద్ధి చేసిన తీరు అద్భుతం. ఇది భారత ప్రతిభకు గుర్తింపుగా చెప్పుకోవాలి. మరోవైపు కరోనా ఉధృతి తగ్గడం శుభ పరిణామం. సంఖ్య లోనూ, తీవ్రతలోనూ గణనీయమైన రీతిలో తగ్గుముఖం పట్టింది. అయితే కొత్తగా నమోదవుతున్న కేసులు ఇంకా జాగ్రత్త అవసరమైన రీతిలోనే ఉంటున్నాయి. ఇప్పుడు దేశంలో వెలుగుచూస్తున్న కేసుల్లో డెబ్భై శాతం వరకూ మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల్లోనే ఉన్నాయి. ప్రత్యేకించి మహారాష్ట్రలో అధికంగా నమోదవు తున్నాయి. ఇదంతా ప్రజల నిర్లక్ష్యంగా కూడా అని గుర్తించాలి. వ్యాక్సిన్ వచ్చినా మనమంతా మన ఆహారపు అలవాట్లు, జాగ్రత్తలను యధావిధిగా పాటించాలని ఈ రెండు రాష్ట్రాల కేసులు హెచ్చరిస్తున్నా యి. దశల వారీగా జనజీవితం సాధారణ స్థితికి రావడం,ఈ మధ్యనే ఎన్నికలు జరగడం, లోకల్ రైళ్లు మళ్ళీ తిరుగుతుండడాన్ని కారణంగా భావిస్తున్నా అసలు కారణం మాత్రం ప్రజల్లో కరోనా నియంత్రణ పట్ల ఉదాసీనత పెరిగిందని గుర్తుంచుకోవాలి.మాస్కుల వినియోగం, భౌతిక దూరం పాటించడం వంటివాటిని తేలిగ్గా తీసుకోరాదని మరోమారు హెచ్చరిస్తున్నాయి. అందుకనే అక్కడి రాష్ట్ర ప్రభుత్వం సామూహిక, సామాజిక కార్యక్రమాలపై మళ్ళీ కొన్ని ఆంక్షలు పెట్టింది. అవసరమైతే లాక్‌డౌన్ పెట్టాల్సి వస్తుందని హెచ్చరించింది. ముంబైలో ధారవి వంటి అతి జనసమ్మర్ద ప్రాంతంలోనే కరోనా వ్యాప్తిని కట్టడి చెయ్యడం వీలు పడిందంటే అది కరోనా నియంత్రణ పద్ధతుల్ని పక్కాగా అమలుచెయ్యడం ద్వారానే అని గుర్తుంచు కోవాలి. ప్రభుత్వంలోనూ, ఇటు ప్రజల్లోనూ కరోనాపట్ల తీవ్ర అప్రమత్తత ఉండాలి. అందరూ క్రమశిక్షణా యుత ప్రవర్తనకు కట్టుబడాలి. లేదంటే ముప్పు అందరికీ తప్పదని గుర్తుంచుకోవాలి. ప్రివెన్షన్ ఈ జ్ బెటర్ దాన్ క్యూర్ లవో, వాటిపై టీకా ప్రభావం ఎంతవరకూ ఉంటుందో ఇంకా స్పష్టత రాలేదు. కనుక పాత రూపంలోని కరోనా బలహీనమైనదని, నశించిపోతుందని, టీకా వచ్చిందని ధీమా పనికిరాదు. దేశ జనాభాలో 21 శాతం మంది ప్రజలు కరోనాకు ప్రభావితం అయ్యారని ఒక అంచనా. వైరస్ పూర్తిగా బలహీనపడాలంటే-అంటే హెర్డ్ ఇమ్యూనిటి రావాలంటే ఆ సంఖ్య నలభై శాతం దాటాలి. అది చాలా దూరం. కాబట్టి అందరూ మాస్కు వినియోగం,భౌతిక దూరం, ముఖం, చేతులు శుభ్రత తరహా కరోనా నియంత్రణ పద్ధతుల్ని విధిగా పాటించాలి. సమూహంలో ఉన్నప్పుడు అలసత్వం వహించరాదు. సమైక్యంగానే కరోనాపై యుద్ధం చెయ్యాలి. అప్పుడే విజయం సాధ్యం. కరోనా వైరస్ దేశంలోకి ప్రవేశించి, పదమూడు నెలలు అవుతున్న వేళ వ్యాక్సిన్ వచ్చిందన్న ధీమా కన్నా నిరంతరంగా మనం జాగ్రత్తలు పాటిస్తూనే ఉండాలి. సోమవారం నాడు కొవిడ్ టీకాల పంపిణీ రెండో దశ దేశవ్యాప్తంగా మొదలయింది. జనవరి పదహారు నాడు మొదలైన మొదటి దశ ప్రధానంగా, వైరస్‌తో అధికంగా వ్యవహారిం చవలసి వచ్చే ఆరోగ్య సిబ్బందికి, పోలీసు తదితర పౌరసేవల సిబ్బందికి ఉద్దేశించింది. కాగా, విస్తృత ప్రజానీకానికి పంపిణీ చేసే క్రమం ఈ దశలో ప్రారంభం అవుతోంది. అరవై సంవత్సరాలు పైబడిన వారు, నలభై అయిదేళ్లు పైబడి దీర్ఘ వ్యాధులున్నవారికి ఈ దశలో టీకాను వేయిస్తున్నారు. ప్రజలకు ఆదర్శంగా ఉండవలసిన నాయకుడు వ్యవహరించవలసిన తీరులోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం నాడు తొలి గడియల్లోనే అఖిల భారత వైద్యవిజ్ఞాన సంస్థ ఎయిమ్స్‌లో టీకా వేయించుకున్నారు. ప్రాణాంతక వ్యాధి ఉధృతంగా ఉన్న రోజుల్లో, దీనికి విరుగుడు తొందరగా రావాలని అందరూ కోరుకున్నవారే. కానీ, తీరా అది అందుబాటులోకి వచ్చిన తరువాత, చాలా మంది వెనుకాడు తున్నారు. ఇందుకు కారణాలు ఊహించడం కష్టమేమీ కాదు. పరిశోధన ప్రయోగాలు ఆనవాయితీ ప్రకారం అన్ని దశలూ పూర్తిచేసుకుని, వినియోగంలోకి రావడం కాక, హడావుడిగా అత్యవసర వినియోగం కోసం విడుదల చేయడం, దానికి సంబంధించి వైద్య, వైజ్ఞానిక బృందాల నుంచి అభ్యంతరాలు వెలువడడం ప్రజలలో సందేహాలను కలిగించాయి. దానికి తోడు, టీకాలు వేయించుకున్న వారిలో కొందరికి వికటించినట్టు వచ్చిన వార్తలు కూడా భయం కలిగించి ఉంటాయి. దేశంలో కరోనా వ్యాప్తి తగ్గుముఖం పట్టినందున, కీలకమయిన దశ అంతా దాటాము కాబట్టి, తొందరపడి టీకా వేయించుకోవలసిన అవసరం లేదని, వేచి చూద్దామని మరికొందరు భావించి ఉండవచ్చు. ఫలితంగా, మొదటి దశ టీకాకరణలో ప్రజలనుంచి పెద్దగా స్పందన లేదు. ఇప్పుడిప్పుడే, టీకా రెండోడోసు కూడా వేసుకున్నవారిలో ప్రతిక్రియలు ఉన్నట్టు పెద్దగా నమోదు కావడం లేదు కాబట్టి, నమ్మకం పెరుగుతోంది. నిజానికి, టీకాల పంపిణీ జరుగుతున్న సంఖ్యలో వికటించిన కేసుల సంఖ్య ఆవగింజంత కూడా లేదు. ఇప్పుడు ప్రధాని,కేంద్రమంత్రులు,రాష్ట్రాల మంత్రులు,అధికారులు,వయోవృద్ధులు వంటి వ్యక్తి టీకా వేసుకుని ప్రోత్సహిస్తున్నారు కాబట్టి, వయోధికులు ముందుకు వచ్చి టీకాను స్వీకరిస్తారని ఆశిద్దాము. తాజాగా దేశంలో యూకే, సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్ వెరైటీ కరోనా కేసులు బయటపడ్డాయి. ఇవన్నీ మ్యుటేషన్ పొందిన వైరస్‌లు. అవి ఎంత ప్రమాదకరమైనవో,ఏ స్థాయిలో వ్యాప్తి చెందగ

అన్న దానిని నిరంతరంగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాలి.

## పవర్ కట్ వెనక చైనా హ్యాకర్లు

### ఆందోళన కలిగిస్తున్న చైనా కుట్రలు

ముంబై,మార్చి2(ఆర్ఎన్ఎ): కరోనాతో ఇప్పుడు భారత్‌ను లొంగదీసుకోవడం కుదరకపోవడంతో ఇక ఇతరత్రా మార్గాల్లో భారత్‌ను దెబ్బతీయాలన్న కుట్రలకు చైనా పదను పెడుతోంది. సరిహద్దుల్లో భారత్‌ను దెబ్బతీయడం కూడా సాధ్యం కాకపోవడం కూడా దానికి నిద్రపట్టనీయడం లేదు. గత ఏడాది దేశ ఆర్థిక రాజధాని ముంబై భారీ పవర్‌కట్ చవిచూడటం వెనుక చైనా హ్యాకర్ల చేతివాటం ఉన్నదన్న వార్తలు దిగ్భ్రాంతితి కలిగిస్తున్నాయి. అక్టోబర్ 12న ఈ పవర్‌కట్‌తో ముంబైలో కీలకమైన కార్యకలాపాలన్నీ నిలిచిపోవడంతో ఆర్థికంగా చాలా నష్టం వాటిల్లింది. ఆస్పత్రులు కరోనా రోగులను రక్షించుకోవడానికి ఇబ్బందిపడ్డాయి. సరిహద్దు వివాదంలో భారత్ వెనక్కుతగ్గని పక్షంలో, దేశం మొత్తాన్ని అంధకారంలో ముంచేయగలమన్న హెచ్చరిక ఇందులో ఉన్నదనీ, చైనా ప్రభుత్వ ప్రోద్బలం మేరకే హ్యాకర్లు ఈ పనిచేశారని అమెరికాలోని రికార్డెడ్ ఫ్యూచర్ సంస్థ అంటున్నది. విద్యుత్‌రంగంలో చైనా సంస్థల కాంట్రాక్టులను పూర్తిగా నిషేధించాలనీ, మరీముఖ్యంగా మాల్‌వేర్ ప్రయోగానికి అవకాశం ఉన్న చైనా డిజిటల్ ఎక్విప్‌మెంట్ వినియోగాన్ని నిలిపివేయాలని భారత ప్రభుత్వం భావిస్తున్నట్టు నిజానికి ఆగస్టులోనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు అమెరికా సంస్థ వెలుగులోకి తెచ్చిన చైనా సైబర్ దాడిలో నిజానిజాలను వెలికి తీయడంతో పాటు, కీలకరంగాల్లో చైనాకు అడ్డుకట్టవేసే విషయంలో ఆవేశంతో ఊగిన మనం ఆ తరువాత ఏ మేరకు నిర్లక్ష్యం వహించిందీ సమీక్షించుకోవడం అవసరం.

## వ్యాక్సిన్ వేయించుకున్న క్రికెటర్ రవిశాస్త్రి

అహ్మదాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): ఇండియన్ క్రికెట్ టీమ్ హెడ్ కోచ్ రవిశాస్త్రి కోవిడ్-19 టీకా తొలి డోసు తీసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులకు రవిశాస్త్రి ధన్యవాదాలు తెలిపారు. రవిశాస్త్రి ఈ వ్యాక్సిన్‌ను గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల అపోలో ఆసుపత్రిలో తీసుకున్నారు. ఈ విషయాన్ని రవిశాస్త్రి స్వయంగా తన అఫీషియల్ ట్విట్టర్ హ్యాండిల్‌లో తెలియజేశారు. టీకా తీసుకుంటున్న సమయంలో ఆయన టీమ్ ఇండియా జర్సీ ధరించి కూర్చుని కనిపిస్తున్నారు. ఆయన పక్కన ఒక మహిళా నర్సు పీపీఈ కిట్ ధరించి ఆయనకు వ్యాక్సిన్ ఇస్తూ కనిపిస్తున్నారు. టీకా తీసుకున్న అనంతరం రవిశాస్త్రి తన ట్విట్టర్ హ్యాండిల్‌లో 'కోవిడ్-19 వ్యాక్సిన్ తొలి డోసు తీసుకున్నాను. మహమ్మారిని తరిమికొట్టేందుకు వ్యాక్సిన్ రూపొందించిన శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అర్బన్ ఎస్పీ

### -ఆరు డివిజన్లలో నామినేషన్ అవకాశం రావడంతో రక్షణ

తిరుపతి,మార్చి2(ఆర్ఎన్ఎ): నగరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అర్బన్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు మంగళవారం పరిశీలించారు. ఆరు డివిజన్లలో ఆరుగురికి తిరిగి నామినేషన్ వేసేందుకు ఎస్ఈసీ అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. నామినేషన్లు వేసే అభ్యర్థులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించామని చెప్పారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నామినేషన్ కేంద్రాలు ఉండేలా పోలీసు ప్రొటోక్షన్ ఏర్పాటు చేసినట్లు అర్బన్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు తెలియజేశారు. ఇదిలావుంటే నామినేషన్లు వేయలేక పోయిన కొందరికి మాత్రమే ఎస్ఈసీ మరో అవకాశం ఇచ్చింది. తిరుపతి నగరపాలక సంస్థలోని 2, 8, 10, 21, 41, 45 డివిజన్లకు సంబంధించి వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం నామినేషన్ వేయవచ్చుని ఎస్ఈసీ ఉత్తర్వులిచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల్లోపు పలువురు నామినేషన్లు దాఖలు చేసారు. ఆ తర్వాత నామినేషన్ల పరిశీలన, బుధవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉపసంహరణలకు గడువుంది. వీటిలో పదో డివిజన్‌కు బీజేపీ అభ్యర్థికి, తక్కినవాటికి గతంలో ఇబ్బందులుపడ్డ టీడీపీ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. పదో డివిజన్‌కు నామినేషన్ వేసేందుకు వచ్చిన టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మన్నెం శ్రీనివాసులు ఆధారాలతోసహా ఫిర్యాదు చేసినా అతడికి అవకాశం ఇవ్వలేదు. టీడీపీ తరపున ఒక సెట్ నామినేషన్ దాఖలు కావడం వల్లే మన్నెంకు అవకాశం రాలేదని తెలుస్తోంది. ఇదే డివిజన్‌కు బీజేపీ అభ్యర్థిగా సీఎన్ శరవణ నామినేషన్ వేసేందుకు వెళుతుండగా వైసీపీ కార్యకర్తలు అతడిని కిందపడదోసి, నామినేషన్ పత్రాలతోపాటు మొబైల్ ఫోన్, ఏటీఎం లాక్కున్నారు. అక్కడున్న ఎస్పీకి శరవణ మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది. ఇప్పుడు అతడికి మళ్లీ అవకాశం వచ్చింది. 41వ డివిజన్‌కు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వచ్చిన టీటీడీ ఉద్యోగుల సంఘ నేత వెంకటేష్ భార్య చంద్రికను వైసీపీ నేతలు అడ్డుకున్నారు. నామినేషన్ పత్రాలను చింపి బయటకు పంపారు. అలాగే టీడీపీ అభ్యర్థి సూర్యకుమారి కూడా వేయలేకపోయారు. 45, 21, 2వ వార్డులకు చెందిన అభ్యర్థుల ఫిర్యాదు మేరకు మళ్లీ అవకాశం వచ్చినప్పటికీ వీరిలో ఒకరు పత్తాలేకుండా పోయారని సమాచారం. మొత్తానికి టీడీపీకి ఐదుచోట్ల అవకాశాలొచ్చినా.. రెండు, మూడు నామినేషన్లు మాత్రమే దాఖలయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇకపోతే జిల్లాలోని మదనపల్లెలో వైసీపీ రెబల్ అభ్యర్థికి బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. నామినేషన్ విత్ డ్రా చేయకుంటే పోలీసు కేసులు పెట్టిస్తామని వైసీపీ నాయకులు బెదిరింపులకు పాల్పడ్డారు. నాలుగవ వార్డు వైసీపీ రెబల్ శ్రుతి భర్త శ్యాంప్రసాద్‌ను 107 సెక్షన్ కింద స్టేషన్ పోలీసులు తరలించారు. అక్కడే వైసీపీ నాయకులు బెదిరింపులకు తెరతీశారు.

## అన్నదాతపై మోడీకి ఎందుకంత కక్ష: తులసిరెడ్డి

అమరావతి,మార్చి2(ఆర్ఎన్ఎ): ప్రధాని మోడీకి అన్నదాతపై ఇంత కక్ష ఎందుకని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ తులసి రెడ్డి ప్రశ్నించారు. రైతులకు వ్యతిరేకంగా 3 నూతన వ్యవసాయ చట్టాలను తెచ్చారన్నారు. మీరు చెప్పారని ఏపీ ముఖ్యమంత్రి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి తద్వారా రైతుల మెడకు ఉరి తాళ్లు బిగించాలని నిర్ణయించారన్నారు. ట్రాక్టరు లేనిదే రైతు వ్యవసాయం

చేయలేదన్నారు. డీజిల్ లేనిది ట్రాక్టర్ కదలదని.. అటువంటి డీజిల్ ధర విపరీతంగా పెరిగిందన్నారు. ఇది చాలదన్నట్లు రసాయన ఎరువుల ధరలు బస్తాకు 100 నుంచి 250 వరకు పెంచాలని నిర్ణయించడం అమానుషమన్నారు. రైతుకు మేలు మాటల్లో కాదు చేతల్లో ఉండాలని తులసిరెడ్డి పేర్కొన్నారు.ట్రాక్టరు లేనిదే రైతు వ్యవసాయం చేయలేడన్నారు. డీజిల్ లేనిది ట్రాక్టర్ కదలదని.. అటువంటి డీజిల్ ధర విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు మేలు మాటల్లో కాదు చేతల్లో ఉండాలని తులసిరెడ్డి పేర్కొన్నారు.

# జనాల్లో కరోనా వ్యాక్సిన భయాలు

### ఆందోళన వద్దంటున్న వైద్య నిపుణులు
### తాజాగా దేశంలో 12,286 కేసులు నమోదు

న్యూఢిల్లీ,మార్చి2(ఆర్ఎన్ఎ): మొదటి దశలో ఇప్పటివరకు కోటీ 43డోసుల టీకాలు వేసారు. కేవలం 25 లక్షల మంది మాత్రమే రెండు డోసులతో పూర్తిగా టీకా స్వీకరించారు. జనాభాలో ఇది ఒక శాతంలో పదోవంతు మాత్రమే. లక్ష్యంగా పెట్టుకున్న జనశ్రేణిలో అందరూ ముందుకు రాలేదని అర్థమవుతూనే ఉన్నది. నిర్దిష్ట వయోశ్రేణిలోని ప్రజలు కోవిన్ అప్లికేషన్ ద్వారా నమోదు చేయించుకుని, టీకాలు వేయించుకోవాలని ఇప్పటికే ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. టీకా కార్యక్రమం సందర్భంగా వైద్యులను, కోవాగ్జిన్ ఆవిష్కరణకు కారకులైన శాస్త్రజ్ఞులను దేశమే కాకుండా ప్రపంచ దేశాలు సైతం ప్రశంసించడం భారత శాస్త్రవేత్తల సత్తాకు నిదర్శనం. కోవిడ్‌ను భారత్ అన్నివిధాల ఎదుర్కొన్నదని ప్రపంచం కూడా ప్రశంసించింది. అయితే కరోనా తెచ్చిన కష్టాలు ఇంకా కళ్లముందు కదలాడుతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఉపాధి కోల్పోయి ఇప్పటికీ కోలుకోకుండా ఉన్న చిరుద్యోగులు అనేక వేలమంది ఉన్నారు. కేంద్రసాయం అందక అలమటించిన రాష్ట్రాలు, కరోనా కాలం ఎటువంటిదో చెప్పగలవు. అయినా ప్రతి ఒక్కరూ అంకితభావంతోనే పనిచేశారు. ఈ దశలో ప్రజల్లో ఉన్న అపోహలు తొలగాలి. ప్రతి ఒక్కరూ టీకా వేయించుకునేందుకు ముందుకు రావాలి. బయాలతో కూర్చుంటే కరోనా ఎప్పుడైనా దాడి చేయవచ్చు. వైద్యుల కూడా ఇదే విషయాన్ని పదేపదే హెచ్చరిస్తున్నారు. ఇదిలావుంటే గత కొన్ని రోజులుగా దేశంలో రోజుకు 16 వేలకు పైగా కేసులు నమోదవుతున్నాయి. కేసులు పెరుగుతున్న తరుణంలో జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరిస్తోంది. మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల్లోనే అత్యధికంగా కేసులు నమోద వుతున్నాయి. అయితే తాజాగా దేశంలో కరోనా కేసులు కాస్త తగ్గాయి. ఇక గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 12,286 కేసులు నమోదయ్యాయి. దీంతో మనదేశంలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం కరోనా కేసుల సంఖ్య 1,11,24,527 కి చేరింది. ఇందులో 1,07,98,921 మంది కోలుకొని డిశ్చార్జ్ కాగా, 1,68,358 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇక గడిచిన 24 గంటల్లో ఇండియాలో కరోనాతో 91 మంది మరణించారు. దీంతో దేశంలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం కరోనా మృతుల సంఖ్య 1,57,248కి చేరింది.

# మళ్లీ కరోనా కేసుల పెరుగుదల

### ఆందోళన వ్యక్తం చేసిన ప్రపంచ ఆరోగ్య సంస్థ
### పేద దేశాలకు కూడా త్వరగా వ్యాక్సిన్ అందాలన్న టెడ్రోస్

జెనీవా,మార్చి2(ఆర్ఎన్ఎ): ప్రపంచ వ్యాప్తంగా మళ్లీ కరోనా కేసుఉల పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాకుండా ఓవైపు వైరస్ వేరియంట్ల వ్యాప్తి కొనసాగు తున్నప్పటికీ.. ప్రజలు జాగ్రత్త చర్యల్ని పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. దీనికితోడు పేదదేశాలకు కూడా వ్యాక్సిన్ అందాల్సి ఉందని పేర్కొంది. ధనిక దేశాల్లో వ్యాక్సినేషన్ ప్రారంభమై మూడు నెలల గడిచిన తర్వాత.. పేద దేశాలకు టీకా చేరడం విచారకరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అంతేకాకుండా గతవారం కరోనా వైరస్ కేసుల సంఖ్య మళ్లీ పెరిగినట్లు డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. గడిచిన ఏడు వారాల్లో తొలిసారిగా గత వారం కేసుల్లో పెరుగుదల కనిపించినట్లు పేర్కొంది. ఈ మేరకు డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ అధానోమ్ జెనీవాలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. కరోనా కేసుల పెరుగుదల ఆందోళనకు గురిచేసే అంశమన్న ఆయన.. కొవిడ్ నిబంధనలను కుదించడమే ఇందుకు కారణంగా చెప్పారు. ప్రపంచంలో చాలా ప్రాంతాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయని టెడ్రోస్ చెప్పారు. అంతర్జాతీయ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా పేద, మధ్య తరగతి దేశాలకు వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ ఆఫ్రికాలోని రెండు దేశాల్లో సోమవారం వ్యాక్సినేషన్ పక్రియ ప్రారంభమైందన్నారు. కొవిడ్ టీకాలను పేద దేశాలకు ఇవ్వకుండా స్వప్రయోజనాలకు వాడు కొంటున్న ధనిక దేశాల తీరును ఆయన తప్పుబట్టారు. ప్రపంచవ్యాప్తంగా ముప్పు పొంచి ఉన్న వారిని కాపాడటం అందరి బాధ్యతగా పేర్కొన్నారు. ధనిక దేశాల్లో వ్యాక్సినేషన్ పక్రియ ప్రారంభమైన మూడు నెలల తర్వాత పేద దేశాలకు వ్యాక్సిన్ చేరడం బాధాకరమైన విషయమ న్నారు. కాగా.. మే చివరి కల్లా 142 పేద దేశాలకు 23.7 కోట్లు టీకా డోసులను పంపిణీ చేయడానికి సిద్ధం కావచ్చు డబ్ల్యూహెచ్‌వో అంచనా వేసింది. జాన్ హాప్కిన్స్ వర్సిటీ గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు 11.4 కోట్లు కరోనా కేసులు నమోదు కాగా.. 20.5లక్షల మంది మరణించారు.

# రాష్ట్రంలో కరోనా రెండోదశ వ్యాప్తి లేదు

### వ్యాక్సిన్ వేయించుకున్న మంత్రి ఎర్రబెల్లి దంపతులు

వరంగల్,మార్చి2(ఆర్ఎన్ఎ): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం వరంగల్



ఎంజీఎం హాస్పిటల్‌కు వచ్చి కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నారు. అలాగే ఆయన సతీమణి, ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషతో కలిసి కొవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్నారు. మేయర్ గుండా ప్రకాశ్‌రావు సైతం వ్యాక్సిన్ తీసుకున్నారు. అనంతరం వారు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, డీఎంహెచ్‌ఓ, ఎంజీఎం సూపరింటెండెంట్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కరోనా రెండోదశ వ్యాప్తి లేదని చెప్పారు. ప్రజలు భయాందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. అయినా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సామాజిక దూ రం పాటిస్తూ.. మాస్క్‌లు ధరించాలని సూచించారు. జాగ్రత్తలు తీసుకుంటూ నిత్య వసర వ్యవహారాలు చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కరోనాపై జరుగుతున్న పోరులో శాస్త్రవేత్తలు, డాక్టర్లు, నర్సులు, ఇతర మెడికల్, పారా మెడికల్ సిబ్బంది, ఫ్రంట్ వారియర్స్ చేస్తున్న కృషిని మంత్రి కొనియాడారు. ప్రజలు ప్రభుత్వ దవాఖానల్లోనే టీకాలు తీసుకోవాలని సూచించారు. మంత్రి ఈటల రాజేందర్, తాను కుటుంబంతో కలిసి ప్రభుత్వ హాస్పిటల్‌నే వ్యాక్సిన్ తీసుకున్నామన్నారు. కరోనా సమయంలో ఎంజీఎం వంటి ప్రభుత్వ దవాఖానలల్లోనే మంచి వైద్యం అందించిన విషయాన్ని మం త్రి గుర్తు చేశారు.

# వ్యవస్థలను భ్రష్టు పట్టించిన వైకాపా

### మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి: గల్లా

గుంటూరు,మార్చి2(ఆర్ఎన్ఎ): వైసీపీకి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఎంపీ గల్లా జయదేవ్ అన్నారు. వైసీపీ అరాచక పాలనకు మున్సిపల్ ఎన్నికల నుంచే చరమగీతం పాడాలని తెలిపారు. మొన్న పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం దౌర్జన్యం అంతా ఇంతా కాదని మండిపడ్డారు. వైసీపీ దౌర్జన్యాలు చేస్తున్నా ప్రజల కోసం టీడీపీ పోరాడుతూనే ఉందని అన్నారు. వైసీపీ అధికారం రాకముందు ఎలా ఉంది, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలా ఉందనేది ప్రజలు గుర్తించారన్నారు. జగన్ ప్రభుత్వం వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించిందని ఎంపీ గల్లా జయదేవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం తెనాలిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ గల్లా జయదేవ్, మాజీ మంత్రి ఆలపాటి రాజా పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి టీడీపీ అభ్యర్థుల్ని గెలిపించాలని మాజీ మంత్రి ఆలపాటితో కలసి ఎంపీ గల్లా అభ్యర్థించారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు పాతర వేస్తోందని ఆలపాటి ఆరోపించారు. ప్రతిపక్షనేతగా చంద్రబాబు నాయుడుకి ఉన్న హక్కులను కాలరాయాలని ముఖ్యమంత్రి జగన్ ప్రయత్నించటం దానికి ప్రభుత్వ అధికారులు సహకరించటం హేయమైన చర్య అన్నారు. ప్రతిపక్ష నాయకుడిని నిర్బంధించటంలో చూపించే ఉత్సాహం పాలనలో చూపిస్తే బాగుటుందని సూచించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నేత చేస్తున్న పోరాటాలతో పాలకుల అసమర్థత బయటపడుతుందనే భయంతోనే ఈ విధంగా నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని నాశనం చేసి సొంత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని రాష్ట్రాభివృద్ధిని కేంద్రానికి తాకట్టు పెట్టిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

## విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 5న ఏపి బంద్

### -తెలంగాణ మద్దతు కోరుతామన్న రామకృష్ణ

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 5న ఏపీ బంద్ నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రకటించారు. హైదరాబాద్‌లోని సీపీఐ కార్యాలయం ముక్దూం భవన్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీతో సహా అన్ని పార్టీలు ముక్తకంఠంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంతమంది వ్యతిరేకిస్తున్నా ఈ ప్లాంట్ విషయంలో మోదీ వెనక్కి తగ్గే పరిస్థితి కనిపించడం లేదని ఆయన విమర్శించారు. స్టీల్ ప్లాంట్ కోసం అప్పట్లో 67 మంది ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా చేశారని ఆయన తెలిపారు. తెలంగాణలో హైదరాబాద్, వరంగల్, అదిలాబాద్ లాంటి చోట్ల స్టీల్ ప్లాంట్ కోసం అప్పట్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. పురంధరేశ్వరి, సోము వీర్రాజులకు ఢిల్లీలో ప్రధాని మోడీ అపాయింట్ మెంట్ కూడా దొరకడం లేదని ఆయన విమర్శించారు. స్టీల్ ఎ÷-లాంట్ అనేసరికి బీజేపీ వాళ్లకు కూడా మోడీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 5న ఏపీలోని 13 జిల్లాలో బంద్ నిర్వహిస్తున్నామని రామకృష్ణ వెల్లడించారు. ఈ బంద్‌కు తెలంగాణ నుంచి కూడా అన్ని పార్టీల మద్దతును కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## మళ్లీ పంజా విసిరిన కరోనా

### -చికిత్స పొందుతూ బిజెపి ఎంపి మృతి

న్యూఢిల్లీ,మార్చి2(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి ఇంకా తన విజ్రుంభన కొనసాగిస్తోంది. తాజాగా బీజేపీ ఎంపీ నంద్ కుమార్ సింగ్ చౌహాన్ గురుగ్రామ్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో మంగళవారం ఉదయం కన్నుమూశారు. నంద్‌కుమార్ మధ్యప్రదేశ్ ఖండ్వ లోక్‌సభ స్థానానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో భోపాల్ లో చికిత్స పొందుతున్న ఆయనని గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌కు తరలించారు. జనవరి 11న ఆయనకు కరోనా పరీక్షలు చేయగా వైరస్‌కు పాజిటివ్‌గా పరీక్షించారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో చౌహాన్ గత కొద్దిరోజులుగా ఆయన వెంటిలేటర్‌పైనే ఉన్నారు. ఆయన స్వస్థలం నిమార్‌లోని బుర్హాన్‌పూర్ జిల్లాలోని షాపూర్. 8 సెప్టెంబర్, 1952లో జన్మించారు. 1996లో షాపూర్ మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షుడిగా రాజకీయ జీవితం ప్రారంభించారు. నంద్‌కుమార్ మృతిపై మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ సంతాపం తెలిపారు.

## జనసేన జాబితా విడుదల

అమరావతి,మార్చి2(ఆర్ఎన్ఎ): జనసేన జాబితాని పొలిటికల్ సెక్రటరీ హరిప్రసాద్ రిలీజ్ చేశారని జనసేన నేత పోతిన వెంకట మహేష్ అన్నారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి అధిక సీట్లు కేటాయించిందన్నారు. టీడీపీలో ఒకరికొకరు కొట్టుకోవడంతోనే సరిపోతుందని విమర్శించారు. అవినీతి, నేర చరిత్ర కలిగిన వారికే వైసిపిలో టిక్కెట్‌లు ఇచ్చారని వారే చెబుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు విజయవాడలో వైసిపి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు, బియ్యం కార్డు పేరు చెప్పి ముప్పై లక్షల మందికి రేషన్ రద్దు చేశారని మండిపడ్డారు. సంక్షేమ పథకాల కోతల ప్రభుత్వం ఇదన్నారు. రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి, రాష్ట్ర అభివృద్ధిని ఆపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు తమ ఓటుతో వైసిపికి బుద్ధి చెప్పాలన్నారు.


## FORM IV

(See rule 8)

| | |
|---|---|
| 1. Place of Publication | : HYDERABAD |
| 2. Periodicity of the Publication | : DAILY |
| 3. Printer's Name | : **VEENADAS** |
| Whether Citizien of India (If foreigner, state the country of origin) | |
| Address | : **VEENA DAS** SRT-74, Jawahar Nagar Hyderabad-500 020 |
| 4. Publisher's Name | : **VEENA DAS** |
| Whether Citizen of India | : Yes |
| 5. Editor's Name | : **B. DEVA DAS** |
| Whether Citizen of India | : Yes |
| (If foreigner, state the country of origin) | : - |
| Address | : SRT-74, Jawahar Nagar, Hyderabad-500 020 |
| 6. Name and address of Individuals who own the Newspaper and partners or shareholders holding more than one percent of the totoal capital. | :**VEENA DAS** SRT-74, Jawahar Nagar, Ashok Nagar, Hyderabad-500 020 |

I, VEENA DAS , herfeby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
VEENA DAS,
Publisher

March 3rd 2021

# వైసిపి వచ్చాకనే ఏపిలో దౌర్జన్యాలు

## -ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలన్న నారాయణ

విజయవాడ,మార్చి2(ఆర్ఎన్ఎ): ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దౌర్జన్యాలు, దోపిడీలు పెరిగిపోతున్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. సంక్షేమ పథకాలపై నమ్మకం ఉంటే ఎన్నికల్లో దౌర్జన్యాలు, బెదిరింపులకు ఎందుకు పాల్పడుతున్నారో చెప్పాలన్నారు. రౌడీయిజం పోవాలంటే విజయవాడ కార్పొరేషన్‌లో టీడీపీ, సీపీఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపు ఇచ్చారు. రేణిగుంట ఎయిర్ పోర్టులో చంద్రబాబును అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ, సీపీఐ కలిసి పోటీ చేస్తున్నామన్నారు. టీడీపీ, సీపీఐ బలపర్చిన అభ్యర్థులకే ఓటేయమని కోరుతున్నామన్నారు. ప్రభుత్వానికి సంక్షేమపథకాలపై నమ్మకముంటే ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులను బలవంతంగా ఎందుకు విత్ డ్రాలు చేయిస్తోందని ప్రశ్నించారు. విజయవాడ కార్పొరేషన్‌లో దౌర్జన్యాలను ఆపాలన్నారు. రాష్ట్రంలో అనేకమైన సంఘటనలు వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్నాయని నారాయణ విమర్శించారు. ఇదిలావుంటే విజయవాడలోని కృష్ణలంక 21వ డివిజన్‌లో సిపిఎం అభ్యర్థిని కోరాడ లక్ష్మి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. డబ్బులకు లొంగొద్దని పిలుపునిచ్చారు.

# ఎస్ఇసి ఆదేశాలు బేఖాతరు..

## -ఓటర్ స్లిప్పులు పంచిన వాలంటీర్లు

అనంతపురం,మార్చి2(ఆర్ఎన్ఎ): త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల కోసం వలంటీర్లను దూరంగా ఉంచాలని ఎస్ఈసీ చెప్పింది. అయితే అనంతపురం జిల్లాలో మాత్రం వలంటీర్లు యథేచ్ఛగా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. తాజాగా ఓటరు స్లిప్పులను వలంటీర్లు పంపిణీ చేస్తూ మీడియా కంటపడ్డారు. కదిరి మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు సైదాపురంలో ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తూ

మీడియాకు వలంటీర్లు దొరికిపోయారు. ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్న వలంటీర్లను సునీత,మమత, వెంకటపతిగా గుర్తించారు. ఈ వలంటీర్లపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు.

# కర్నూలు జిల్లాలో టిడిపికి షాక్

## -వైకాపాలో చేరిన మాజీ ఛైర్మన్ బంగి అనంతయ్య

కర్నూలు,మార్చి2(ఆర్ఎన్ఎ): టీడీపీని దెబ్బకొట్టేందుకు వైసీపీ వ్యూహాలు కొనసాగుతున్నాయి. తాజాగా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు ముందు టీడీపీ నేత, కర్నూలు మాజీ మేయర్ బంగి అనంతయ్య టీడీపీని వీడి వైసీపీలో చేరారు. కర్నూలు మేయర్‌గా పని చేసిన బంగి అనంతయ్యకు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ప్రజా సమస్యలపై వినూత్నమైన పద్దతుల్లో నిరసనలు తెలియజేస్తుంటారు. ఆ రకంగా ప్రతిసారీ వార్తల్లో నిలుస్తుంటారు. టీడీపీలో కొనసాగుతున్న ఆయన సమైక్యాంధ్ర ఉద్యమం, ప్రత్యేక హోదా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. అలాంటి బంగి అనంతయ్య కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ సమక్షంలో వైసీపీలో చేరారు. కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు మరికొంతమంది అధికార పార్టీలో చేరారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు అనంతయ్య చెప్పారు. కర్నూలుతో పాటు రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. అనంతయ్య 1995 నుంచి 2000 వరకు కర్నూలు మేయర్‌గా పనిచేశారు. వివిధ వేషధారణలతో ప్రభుత్వ విధానాలను ఎండగట్టడంలో ఆయనకు ఆయనే సాటి. గతంలో చంద్రబాబు తో సహా రాజకీయంగా తనను అందరూ మోసం చేశారనే ఆవేదనతోనే ఆయన ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.అప్పటి నుండి కొంత క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్న బంగి అనంతయ్య.. తాజాగా వైసీపీలో చేరారు

# దమ్ముంటే ఎన్నికలకు వెళ్లండి

## -వైకాపా గెలిస్తే టిడిపిని మూసేస్తాం: బుద్దా వెంకన్న

అమరావతి,మార్చి2(ఆర్ఎన్ఎ): రేణిగుంట విమానాశ్రయంలో తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అడ్డుకోవడం సీఎం జగన్ పిరికిపంద చర్య అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబే తిరిగి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతాడన్న భయం జగన్‌లో మొదలైందన్నారు. జగన్‌కు నిజంగా ప్రజాబలముంటే తక్షణమే అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. అసలు ఆ ఎన్నికల్లో వైసీపీని ప్రజలు ఆదరిస్తే, టీడీపీని మూసేస్తామని బుద్దా వెంకన్న సవాల్ విసిరారు. ప్రజాబలంతో టీడీపీ విజయం సాధిస్తే, వైసీపీ దుకాణం కట్టేయడానికి జగన్ సిద్ధమేనా? అని ప్రశ్నించారు. దుష్టశక్తులపై పోరాడే విషయంలో చంద్రబాబు వెనకడుగు వేయరనే వాస్తవాన్ని ప్రజలు గమనించాలని బుద్దా వెంకన్న పేర్కొన్నారు.

# గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ హవా

గాంధీనగర్,మార్చి2(ఆర్ఎన్ఎ): గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగిస్తోంది. ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతోంది. మధ్యాహ్నం 2 గంటల వరకూ వెలువడిన ట్రెండ్స్ ప్రకారం, 1,636 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ 625, ఆమ్ ఆద్మీ పార్టీ 16 సీట్లలో ఆధిక్యంలో ఉన్నాయి. మొత్తం 231 తాలూకా పంచాయతీల్లోని 4,772 సీట్లలో ఇండిపెండెట్లు 51 స్థానాలు, బీఎస్పీ 5, ఇతరులు 6 నియోజకవర్గాల్లో ఆధిక్యం కొనసాగిస్తున్నారు. 31 జిల్లా పంచాయతీల్లోని 980 సీట్లలో బీజేపీ 382 సీట్లలోనూ, కాంగ్రెస్ 84 సీట్లలోనూ ఆధిక్యం కొనసాగిస్తున్నాయి. బీఎస్పీ, ఇండిపెండెంట్లు, ఇతరులు

ఒక్కో సీటులో ఆధిక్యంలో ఉన్నారు. మున్సిపాలిటీల్లో బీజేపీ 1.182 సీట్లలో ధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ 214 సీట్లలోనూ, ఇండిపెండెంట్లు 73, ఆప్ 2, బీఎస్పీ 2, ఇతరులు 10 సీట్లలో ఆధిక్యంలో ఉన్నారు.

# రూ. 3 లక్షల విలువైన గంజాయి పట్టివేత



ఆదిలాబాద్ , మార్చి 2 :: అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఆదిలాబాద్ సమీపంలోని కచ్కంటి వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆదిలాబాద్‌కు చెందిన ఉస్మాన్, బల్వంత్, పరమేశ్వర్ అనే వ్యక్తులు గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. విజయవాడ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా 30 సంచుల్లో 60 కిలోల గంజాయిని తరలిస్తున్నారు. వీటి విలువ సుమారు రూ. 3 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరాలను వెల్లడించారు.

# దానాపూర్ రైలుకు తప్పిన ముప్పు

## -ఇంజిన్ నుంచి విడిపోయిన బోగీలు

జనగామ,మార్చి2(ఆర్ఎన్ఎ): ధానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. మంగళవారం సికింద్రాబాద్ నుంచి దానాపూర్ బయలుదేరిన రైలు (02791) జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ సమీపంలో ఉదయం 10.54 గంటల ప్రాంతంలో ఇంజిన్ నుంచి బోగీలు విడిపోయాయి. దీంతో ఇంజిన్ 250 మీటర్లు బోగీలు లేకుండానే ముందుకెళ్లింది. ఈ ఘటనతో ఒక్కసారిగా ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన రైల్వే సిబ్బంది మళ్లీ ఇంజిన్‌ను వెనక్కి రప్పించి.. బోగీలను ఇంజిన్‌తో అనుసంధానించడంతో తిరిగి రైలు బయలుదేరింది. ఇంజిన్ నుంచి బోగీలు విడిపోవడంతో సుమారు అరగంట పాటు స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వే గేటు వద్ద బోగీలు ఆగిపోయాయి. అయితే కప్లింగ్ లింక్ ఊడిపోవడంతో ఇంజిన్ నుంచి బోగీలు విడిపోయిందని రైల్వేవర్గాలు తెలిపాయి.

# న్యాయవాద దంపతుల హత్య కేసు విచారణ

## నిందితులను ప్రశ్నిస్తున్న పోలీసులు

## కత్తులు దొరకడంతో ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపే యత్నాలు

పెద్దపల్లి,మార్చి2(ఆర్ఎన్ఎ): న్యాయవాది వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఐదోరోజు మంగళవారం పోలీసులు నిందితులను ప్రశ్నిస్తున్నారు. హత్యకు వాడిన కత్తులను పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపనున్నారు. వీటిని గజ ఈతగాళ్ల ద్వారా సంపాదించారు. కత్తులు దొరకడంతో హత్య కేసులో ఇవి కీలకం కానున్నాయి. అనంతరం నిందితులను కోర్టుకు అప్పగించనున్నారు. వామన్‌రావు తండ్రి కిషన్‌రావు సోదరుడు ఇంద్రశేఖర్‌తోపాటు మంథని మాజీ ఉ పసర్పంచ్ సతీష్‌కు రామగుండం పోలీస్ కమిషనర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు వ్యక్తిగత భద్రతతోపాటు వారి ఇళ్ల వద్ద పోలీస్ పికెట్‌లను ఏర్పాటు చేశారు. కాగా హత్యకు గురైన న్యాయవాద దంపతుల్లో గట్టు వామన్‌రావు ఘటనా స్థలంలోనే మాట్లాడే ప్రయత్నం చేశారు. ఆయన్ను అంబులెన్సులో తరలిస్తున్నప్పుడే స్థానిక ఎమ్మార్వో లేదా గెజిటెడ్ ఆఫీసర్ సమక్షంలో మరణ వాంగ్మూలాన్ని ఎందుకు నమోదు చేయలేదని అడ్వొకేట్ జనరల్ (ఏజీ)ను హైకోర్టు ప్రశ్నించింది. ఈ కేసులో నిందితుల నేరాంగీకార వాంగ్మూలాలను మేజిస్ట్రేట్ ముందు ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. పోలీసుల సమక్షంలో ఇచ్చిన నేరాంగీకార వాంగ్మూలాలు కోర్టు ముందు నిలువజాలవనే అంశం తెలియదా? అని ప్రశ్నించింది. ఫిబ్రవరి 17న ఘటన జరిగింది. 18న నిందితుల వాంగ్మూలాలు నమోదు చేసినట్లు స్థాయీ నివేదికలో పేర్కొన్నారు. కేవలం ఇద్దరు సాక్షుల వాంగ్మూలాలే మేజిస్ట్రేట్ ముందు నమోదు చేశారు. మిగిలిన వారి వాంగ్మూలాల నమోదుకు ఇంకెంత కాలం పడుతుందని ఆరా తీసింది. హత్య ఘటనను అక్కడే నిలబడి చూసిన వారు, బస్సు డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారని.. సాధ్యమైనంత త్వరగా వారి వాంగ్మూలాలు రికార్డు చేయాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణ నాటికి దర్యాప్తు తీరును వివరిస్తూ నివేదిక ఇవ్వాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డిల ధర్మాసనం సోమవారం ఆదేశాలు జారీచేసింది. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు, పీవీ నాగమణిల హత్యపై తీవ్రంగా స్పందించిన ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యం సోమవారం మరోసారి విచారణకు వచ్చింది. కేసు దర్యాప్తు తీరుపై అదనపు డీసీపీ ఇచ్చిన నివేదికను సీల్డ్ కవరులో ధర్మాసనానికి అందజేశారు. దాన్ని పరిశీలించిన ధర్మాసనం పలు సందేహాలు వ్యక్తం చేసింది.

# మున్సిపల్ ఎన్నికలతో ముగియనున్న గోల్

## పట్టుబట్టి స్థానిక ఎన్నికల నిర్వహణలో నిమ్మగడ్డ పైచేయి

## 10న మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం

అమరావతి,మార్చి2(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ తన పట్టుదలతో వరుసగా ఎన్నికలను పూర్తి చేయబోతున్నారు. మున్సిపల్ ఎన్నికలతో పాటే ఆయన పదవీకాలం కూడా ముగియనుంది. ఆయన హయాంలో ఎన్నికలు నిర్వహించేందుకు వెనకాడిని వైకాపా ప్రభుత్వం ఇప్పుడు విజయం సాధించడంతో ఫర్వాలేదన్న పరిస్థితికి వచ్చింది. పురపాలక, నగర పాలక, నగర పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కొనసాగింపుగా రాష్ట్ర ఎన్నికల సంఘం గత నెల 15న ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల ప్రక్రియ ఎక్కడ నిలిచిపోయిందో.. అక్కడి నుంచే ప్రారంభిస్తామని గత ఏడాది మార్చి 15న ఇచ్చిన ఉత్తర్వుల్లో ఎస్ఈసీ పేర్కొందని తెలిపింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి 27 రోజుల సమయాన్ని తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను పిటిషనర్ సవాల్ చేయలేదని.. ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రారంభించాలన్న ఎస్ఈసీ నిర్ణయాన్ని తప్పుపట్టలేమని స్పష్టం చేసింది. ఎన్నికల వాయిదా నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించిందని గుర్తుచేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరూప్ కుమార్ గోస్వామి, జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఆదేశాలిచ్చింది. పురపాలక, నగరపాలక, నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు నిరుడు మార్చి 9న ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీ చేయడం.. నామినేషన్ల ఉపసంహరణ దశలో కరోనా విజృంభణ కారణంగా మార్చి 15న ఎన్నికలను వాయిదా వేయడం.. నాడు నిలిచిపోయిన ఎన్నికలను ఆగిన దగ్గర నుంచే కొనసాగించేందుకు తాజాగా గత నెల 15న నోటిఫికేషన్ జారీ చేయడం.. దీనిని సవాల్ చేస్తూ గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు చెందిన జీవీ రావు పిల్ దాఖలు చేసారు. దీనిపై నిర్ణయం రావాల్సి ఉంది. అయితే ఈలోగా ఏర్పాట్లు మాత్రం ఆగడం లేదు.

రాష్ట్రంలో ఏడాది కిందటే జరగాల్సిన మున్సిపల్ ఎన్నికలు అనేక అవాంతరాలను అధిగమించి ఎట్టకేలకు ఈ నెల 10న జరుగుతున్నాయి. పార్టీ గుర్తులపై ఎన్నికలు కావడంతో రాజకీయ పార్టీలు వారి ఎజెండాలకు అనుగుణంగా ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. పట్టణ ప్రజలను అతలాకుతలం చేసిన కరోనా వ్యాప్తి అనంతరం, మళ్లీ వైరస్ సెకెండ్ వేవ్ భయాలు అలముకుంటున్న వేళ జరుగుతున్న ఎన్నికలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడం, వైద్యం, విద్య, కుటుంబ సంక్షేమం వంటి రంగాలలో మెరుగైన పాత్ర పోషించడం చేయాలి. అందుకు ఎదురయ్యే సవాళ్లు, ముఖ్యాంశాలపై ఎన్నికల్లో చర్చనీయాంశాలు కావాలి. కాని పట్టణ పేదల జీవితాలకు, వారి దైనందిన సమస్యలకు కించిత్తు సంబంధం లేని అంశాల చుట్టూ చర్చలు జరుగుతున్నాయి.విధులు, అధికారాలు కలిగి ఉండే పురపాలక సంస్థలు నేడు అవసరం. కాని ప్రధాన పార్టీలు ఆ విషయానికి ఏ మాత్రమూ ప్రాధాన్యత ఇవ్వడంలేదు. 73, 74 రాజ్యాంగ సవరణలు స్థానిక సంస్థలకు అధికారాలను, విధులను, ఆర్థిక వనరులను వికేంద్రీకరించాలని చెబుతున్నాయి. సవరణలు చేసి మూడున్నర దశాబ్దాలైంది. ఆచరణలో అందుకు భిన్నంగా జరిగింది. మున్సిపాలిటీలకు ఉన్న వృత్తి, వినోద పన్నులు, స్టాంపు డ్యూటీలో వాటా తదితర వనరులను రాష్ట్రం చేజిక్కించుకుంది. అత్యధిక మున్సిపాలిటీలు సిబ్బందికి జీతాలిచ్చే పరిస్థితిలో లేవు. మరోవైపు ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, యూజర్ ఛార్జీలు, పన్నుల పెంపు చేపట్టాలన్న ఒత్తిడి కేంద్రం నుంచి, రాష్ట్రం నుంచి వస్తోంది. ఏ దేశ అభివృద్ధికైనా పట్టణాభివృద్ధి ప్రధాన కొలమానం. స్థానిక సంస్థల ఉనికికి పౌర జీవనానికి పాలకుల విధానాల రూపంలో పొంచి ఉన్న ప్రమాదాలపై ఎన్నికల సందర్భంలోనైనా ప్రజలు ఆలోచించి ఓటేయాల్సి ఉంది.

# అసోం ప్రచారంలో బిజీగా ప్రియాంక

## తేయాకు తోటల్లో కార్మికులతో కలసి ముచ్చట్లు

గౌహతి,మార్చి2(ఆర్ఎన్ఎ): మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ సమయంలో ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు అసోం కాంగ్రెస్ యూనిట్ పావులు కదుపుతోంది. ఆ బాధ్యత ఇప్పుడు కొత్తతరం నేతలపై పడింది. ఈ ఎజెండాను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అసోంలో ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. మహిళలు, కార్మికులు, రైతులను నేరుగా కలుసుకుంటూ పార్టీ సందేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలంటూ ప్రచారం సాగిస్తున్నారు. ఇందులో భాగంగా అసోంలోని బిశ్వనాథ్‌లో టీ గార్డెన్ కార్మికులతో మంగళవారంనాడు ప్రియాంక మమేక మయ్యారు. తానూ ఓ కార్మికురాలిగా మారి టీ ఆకులను కోస్తూ కనిపించారు. నుదుటికి బ్యాండ్ కట్టుకుని, వీపు వెనుక బుట్టను ఏర్పాటు చేసుకుని అందులో టీ ఆకులు వేస్తూ కార్మికులతో ముచ్చటించారు. నడుముకు ఏప్రాన్ కూడా కట్టుకున్నారు. 'మీ భయాలు, కలలు అవగాహన చేసుకోవడానికి మేము ప్రాధాన్యం ఇస్తాం' అంటూ తేయాకు కార్మికులకు ప్రియాంక భరోసా ఇచ్చారు. అనంతరం ఓ ట్వీట్‌లో తేయాకు తోటల కార్మికుల నిరాడంబరం జీవితం, వారి శ్రమను వివరించారని. దేశానికి విలువైన సేవలు అందిస్తున్నారంటూ కొనియాడారు. వాళ్లు కష్టించి పని చేసే తీరు తెలుసుకున్నానని, వాటి కుటుంబాల క్షేమసమాచారం, ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకున్నానని, వారు తన పట్ల చూపించిన అభిమానం ఎప్పటికీ మరిచిపోలేనని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. తేయాకు తోటల మహిళా కార్మికులతో ప్రియాంక ముఖాముఖీ ఫోటోలు, వీడియోలను కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది. అసోంలో మార్చి 27 నుంచి మూడు విడతల్లో ఎన్నికలు జరుగనున్నాయి. సుమారు 35 సీట్లలో తేయాకు కార్మికులు ఆయా పార్టీల అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశిరచగలుగుతుతారు.

# రైతులు బకాయిలు చెల్లించకున్నా కరెంటు కట్ చేయం : అజిత్ పవార్

ముంబై, మార్చి 2 : రైతుల విద్యుత్ బకాయిల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తగ్గింది. బకాయిలు చెల్లించకున్నా రైతుల విద్యుత్ మోటార్లకు సరఫరా నిలిపివేయబోమని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మంగళవారం ప్రకటించారు. విద్యుత్ బకాయిలు చెల్లించని రైతులకు సరఫరా నిలిపివేస్తూ చేపట్టిన డ్రైవ్‌ను వెంటనే నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయంపై శాసనసభలో తీర్మానం చేస్తామని పవార్ పేర్కొన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించని రైతుల విద్యుత్ మోటార్లకు ప్రభుత్వం కరెంట్ సరఫరా నిలిపివేస్తుండటంతో బీజేపీ ఎమ్మెల్యేలు శాసనసభలో ధర్నాకు దిగారు. స్పందించిన అజిత్ పవార్ ఈ చర్యను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. శాసనసభ్యులు సంతృప్తి వ్యక్తం చేసిన తరువాతే ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవార్ తెలిపారు.

# జేఎన్‌టీయూహెచ్ నుంచి పీహెచ్‌డీ అందుకున్న వరంగల్ నిట్ ఫ్యాకల్టీ సభ్యుడు

వరంగల్ అర్బన్, మార్చి 2 :: కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్(కేఐటీఎస్‌డబ్ల్యు), డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్(ఈఈఈ) విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రకాష్ వాడపల్లి జేఎన్‌టీయూ హైదరాబాద్ నుంచి పీహెచ్‌డీ డిగ్రీ అందుకున్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొ.కె.అశోకా రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. పవర్ క్వాలిటీ ఇంప్రూవ్ మెంట్ యూజింగ్ మల్టీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్‌పై ప్రకాష్ తన థీసిస్‌ను సమర్పించినట్లుగా తెలిపారు. జేఎన్‌టీ యూహెచ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎస్.తారా కళ్యాణి అదేవిధంగా విట్స్ ఈఈఈ హెడ్, ప్రొఫెసర్ డా. టి. రామ సుబ్బారెడ్డి పర్యవేక్షణలో ప్రకాష్ పరిశోధన పూర్తిచేశారు.

# మొక్కలు నాటిన హోంమంత్రి



హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ పిలుపు మేరకు.. గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ మంగళవారం మొక్కలు నాటారు. మలక్‌పేట అజంపురాలోని జీహెచ్ఎంసీ పార్క్‌లో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాలి లేనిదే మనిషి లేడన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, కాపాడాలని పిలుపునిచ్చారు. జన్మదినం సందర్భంగా ఇతర కార్యక్రమాలు చేపట్టకుండా సమాజానికి ఉపయోగపడేలా వాతావరణం కాలుష్యం నిర్మూలన కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంపీ సంతోష్‌కుమార్ పిలుపు మేరకు మొక్కలు నాటినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పుట్టిన రోజున గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆజం అలీ, గ్రీన్ ఇండియా చాలెంజ్ కో ఫౌండర్ రాఘవ, కిశోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, తీగల సునరీతారెడ్డి, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్‌లో మహమ్మారి కలకలం

# మఠంలో 154 మంది సన్యాసులకు కరోనా పాజిటివ్!

సిమ్లా, మార్చి 2: హిమాచల్ ప్రదేశ్‌లో ధర్మశాల సమీపంలోని సిద్బరి గైటో తాంత్రిక్ మఠంలో 154 మంది సన్యాసులకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఫిబ్రవరి 23న జిల్లాలో పలు కేసులు వెలుగుచూడగా, తాజాగా సిద్బరి మఠానికి చెందిన సన్యాసుల్లో 154 కొవిడ్-19 కేసులు బయటపడ్డాయని కాంగ్రా జిల్లా ముఖ్య వైద్యాధికారి డాక్టర్ గుర్‌దర్శన్ గుప్తా పేర్కొన్నారు. వీరిలో ఒక సన్యాసి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పారు. కరోనా పాజిటివ్‌గా తేలిన మిగిలిన వారిని మఠంలోనే క్వారంటైన్‌లో ఉంచామని తెలిపారు. ఈ మఠం పరిధిలోని ప్రాంతాన్ని కంటైన్మెంట్ జోన్‌గా ప్రకటించా మని, ఈ ప్రాంతంలోకి ఏ ఒక్కరినీ అనుమతించడం లేదని వెల్లడించారు. కరోనా వైరస్ సోకిన సన్యాసుల్లో పలువురు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కర్ణాటక, ఢిల్లీలో ప్రయాణించారని డాక్టర్ గుప్తా తెలిపారు. కరోనా పాజిటివ్‌గా తేలిన సన్యాసుల్లో అత్యధికులకు ఎలాంటి వ్యాధి లక్షణాలు లేవని చెప్పారు.

# కట్టెల పొయ్యిపై వంటతో నిరసన

## -బిజెపికి జగన్ వత్తాసుగా మారారన్న శైలజానాథ్

అనంతపురం,మార్చి2(ఆర్ఎన్ఎ): గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ఏపీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్ నిరసన చేపట్టారు. కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సామాన్యులు కొనలేని విధంగా గ్యాస్ ధరలు, పెట్రోల్ ధరలు పెరిగాయని మండిపడ్డారు. ఒక్క నెలలోనే గ్యాస్ ధరలను మూడు సార్లు పెంచడంతో దాదాపు రూ.900లకు గ్యాస్ ధర చేరుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్లమెంటు వద్ద రోడ్డుపై గ్యాస్ సిలెండర్లను మోసి నిరసన తెలిపిన బీజేపీ నేతలు ఇప్పుడు ప్రధాని ఇంటి ఎదుట ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఆర్థిక మిత్రులు లాభపడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారం వేస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ తానా అంటే ఏపీ సీఎం జగన్ కూడా తందానా అంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ టాక్స్‌ను తగ్గించుకోవాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు

# ప్రపంచ వ్యాప్తంగా ఐదుగురిలో ఒకరికి వినికిడి సమస్య

## - ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక వెల్లడి

జెనీవా,మార్చి2(ఆర్ఎన్ఎ): వినికిడి లోపం సమస్యపై వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తన తాజా నివేదికలో హెచ్చరిక జారీ చేసింది. ప్రపంచ జనాభాలో నలుగురిలో ఒకరు 2050 నాటికి వినికిడి సమస్యతో బాధ పడతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) మంగళవారం హెచ్చరించింది. అంటువ్యాధులు, జనన లోపాలు, మారిన జీవనశైలితో పాటు వివిధ సమస్యల వల్ల పిల్లల్లో వినికిడి లోపాలు బహిర్గతం అయ్యే ప్రమాదముందని డబ్ల్యూహెచ్ఓ తన నివేదికలో వెల్లడించింది. వినికిడి లోపాల నివారణకు చికిత్స కోసం అదనపు పెట్టుబడులు పెట్టాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పిలుపునిచ్చింది. వినికిడి లోపం సమస్య వల్ల కమ్యూనికేషన్, విద్య, ఉపాధికి దూరమయ్యే ప్రమాదముందని నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఐదుగురిలో ఒకరికి వినికిడి సమస్యలున్నాయని, 2050 నాటికి ఇది మరింత పెరిగి ప్రతీ నలుగురిలో ఒకరికి ఈ సమస్య ఏర్పడుతుందని ప్రపంచ ఆరోగ్యసంస్థ తన నివేదికలో పేర్కొంది.

రాబోయే మూడు దశాబ్దాల్లో వినికిడి లోపం ఉన్న వారి సంఖ్య ఒకటిన్నర రెట్టు పెరగవచ్చిన నివేదిక వెల్లడించింది. 2050 నాటికి వినికిడి లోపం ఉన్నవారి సంఖ్య 1.5 బిలియన్ల నుచి 2.5 బిలియన్లకు పెరగవచ్చని డబ్ల్యూహెచ్ఓ వివరించింది. పేద దేశాల్లో వినికిడి సమస్యలతో బాధపడుతున్న వారు ఎక్కువగా ఉన్నా వారికి చికిత్స చేసే నిపుణుల సంఖ్య కూడా తక్కువగా ఉందని వెల్లడైంది. బహిరంగ ప్రదేశాల్లో శబ్దాన్ని తగ్గించడం, వినికిడి లోపం కలిగించే మెనింజైటిస్ వ్యాధులకు టీకాలు వేయించాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రతిపాదించింది. పిల్లల్లో వినికిడి లోపాన్ని నివారించవచ్చని, దీనికోసం సమస్యను గుర్తించి పరిష్కరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ తన నివేదికలో సూచించారు.

# నూతన వ్యవసాయ చట్టాలతో రైతులకు తీవ్ర నష్టం : మంత్రి కొప్పుల



పెద్దపల్లి, మార్చి 2: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలతో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జిల్లాలోని ధర్మారం మండలం మల్లాపూర్, కటికెనపల్లి, బొట్లవనపర్తి, దొంగతుర్తి, గ్రామాల్లో పర్యటించిన మంత్రి ఆయా గ్రామాల్లో రైతు వేదికలను ప్రారంభించి మంత్రి మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. దేశంలోకెల్లా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి రైతులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.

# టీకా వేసుకున్న రాజ్‌నాథ్ సింగ్.. కోవిన్‌లో 50 లక్షల రిజిస్ట్రేషన్లు



న్యూఢిల్లీ,మార్చి 2: రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ కోవిడ్ టీకా తొలి డోసు వేసుకున్నారు. ఢిల్లీలోని ఆర్ఆర్ హాస్పిటల్‌లో ఆయన టీకా తీసుకున్నారు. దేశవ్యాప్తంగా 60 ఏళ్లు దాటిన వారికి ఉచిత కోవిడ్ టీకా పంపిణీ నిన్నటి నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే కోవిడ్ టీకా తీసుకోవాలనుకునేవారు.. కోవిన్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలి. ఇప్పటి వరకు కోవిన్ పోర్టల్‌లో 50 లక్షల రిజిస్ట్రేషన్లు అయినట్లు కోవిడ్ వ్యాక్సినేషన్ గ్రూపు చైర్మన్ ఆర్ఎస్ శర్మ తెలిపారు.

కొన్ని రాష్ట్రాల్లో కోవిడ్ యాక్టివ్ కేసులు పెరిగాయని, అయితే రికవరీ అయిన కేసులు 97 శాతంగా ఉన్నట్లు ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు, పంజాబ్‌కు కేంద్ర బృందాలను పంపినట్లు ఆయన చెప్పారు. హర్యానాలో పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు.

# ధర్మపురిలో సంకష్ట చతుర్థి పూజలు

ధర్మపురి,మార్చి2(ఆర్ఎన్ఎ): సంకష్ట హర చతుర్థి వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురిలో ప్రత్యేక పూజలు జరిపారు. లక్ష్మీనృసింహ స్వామి అనుబంధ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలోని గణపతి దేవాలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, గణపతి ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించారు. అనంతరం హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అంగారక చతుర్థి నాడు సంకటహర చతుర్థి వ్రతం ఆచరించడం వల్ల జాతకంలోని కుజదోష సమస్యలు తొలగడంతో పాటుగా చేసే పనుల్లో సంకటాలన్నీ తొలగి శుభాలు చేకూరుతాయని ప్రతీతి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. గణపతికి అత్యంత ప్రీతిపాత్రమైన తిథుల్లో ప్రధానమైనది చవితి తిథి. ఈ రోజున పలువురు భక్తులు వ్రతం నిర్వహిస్తుంటారు. అయితే ఈ చవితి, చతుర్థి పూజను రెండు రకములుగా ఆచరిస్తారు. మొదటిది వరద చతుర్థి, రెండోది సంకష్టహర చతుర్థి అమావాస్య తర్వాత వచ్చే చతుర్థి రోజున చేసే వ్రతాన్ని వరద చతుర్థి అని, పౌర్ణమి తర్వాత వచ్చే చతుర్థి రోజున చేసే వ్రతాన్ని సంకష్టహర చతుర్థి.. లేదంటే సంకటహర చతుర్థి వ్రతం అంటారు. ఇందులో వరదచతుర్థిని వినాయక వ్రతంగా వినాయక చవితి రోజున ఆచరిస్తారు. సంకటాలను తొలించే సంకట హర చతుర్థి వ్రతంను మాత్రం ఆలంబనంగా ఆచరిస్తూ ఉంటారు. ఒకవేళ సంకష్ట హర చతుర్థి మంగళవారం వస్తే దాన్ని అంగారక చతుర్థిగా పిలుస్తారు. అలా కలిసి రావడం చాలా విశేషమైన పర్వదినం.

# కరోనా యుద్ధంతో ఇతర వ్యాధులను నిర్లక్ష్యం చేశామా..!

### ('సెంటర్ ఫర్ డిసీజ్ డైనమిక్స్, ఎకనమిక్స్ అండ్ పాలసీ 'తాజా నివేదిక ఆధారంగా)

మన రాష్ట్రంలో 02 మార్చి 2020 రోజున తొలి కరోనా కేసు నమోదైంది. గత ఏడాది కాలంగా వైరస్ మహమ్మారి అనేక ప్రాణాలు తీసుకోగా, మరెందరో కోవిడ్-19 నుండి రికవరీ అయినారు. నేటికి కరోనా మహమ్మారి కారణంగా ప్రపంచవ్యాప్తంగా 114.7 మిలియన్ల కేసులు బయట పడగా అందులో 2.54 మిలియన్ల మరణాలు, 90.25 మిలియన్ల రికవరీలు నమోదు అయినాయి. ఇండియాలో 11.1 మిలియన్ల కేసులు నమోదు కాగా 1.57 లక్షల మరణాలు మరియు 10.8 మిలియన్ల రికవరీలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో 8.90 లక్షల కేసులు గుర్తించగా 8.82 లక్షల రికవరీలు మరియు 7,169 మరణాలు జరిగాయి. తెలంగాణలో 2.99 లక్షల కేసులు నిర్ధారించగా 2.95 రికవరీలు మరియు 1,634 మరణాలు నమోదు అయినాయి. కరోనా విజృంభణతో ప్రపంచంతో పాటు ఇండియాలో కూడా లాక్‌డౌన్‌లు, సామాజిక క్రమశిక్షణలు, జీవనశైలిలో అనివార్య మార్పులు బలవంతంగా చోటు చేసుకున్నాయి. కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వ యంత్రాంగాలు కరోనా కట్టడి, కోవిడ్-19 చికిత్సలు మరియు అవగాహనా కార్యక్రమాల నిర్వహణలో ఏకాగ్రత పెట్టడం మరియు శక్తియుక్తులను వినియోగించడం మనకు ఇంకా గుర్తుంది. కోవిడ్ భయంతో ఇతర వ్యాధులను నిర్లక్ష్యం చేయడంతో వాటి టీకాలు, చికిత్స మరియు నిర్ధారణలపై శ్రద్ధ కరువైంది.

కోవిడ్ నియంత్రణలో దృష్టి పెట్టిన ప్రభుత్వాలు ఇతర భయంకర వ్యాధులైన క్షయ (ట్యుబర్‌క్యులోసిస్, టీబీ), మలేరియా లాంటి నివారించగల, సంక్రమణ, ప్రాణాంతక రోగాల కట్టడి పట్ల అజాగ్రత్త వహించడం అతి ప్రమాదకరంగా మారనుందని 'సెంటర్ ఫర్ డిసీజ్ డైనమిక్స్, ఎకనమిక్స్ అండ్ పాలసీ (సిడిడిఈపి)' తాజా నివేదిక వివరిస్తోంది. ఇటీవల సౌత్ ఈస్ట్ ఏసియా ప్రాంత దేశాల సంక్రమణ వ్యాధుల వ్యాప్తికి సంబంధించిన నివేదికను సిడిడిఈపి విడుదల చేసి పలు హెచ్చరికలు చేసింది. దేశాల ఆరోగ్య మరియు ఆర్థిక సమస్యలకు దారితీసే అంటువ్యాధుల వ్యాప్తి ప్రపంచ దేశాల్లో కెల్లా ఇండియాలోనే టిబి, మలేరియా మరియు ఇతర జబ్బులు అధికంగా నమోదు అవుతున్నాయని తెలుస్తోంది. దక్షిణ ఆసియాలో హెచ్ఐవి, మలేరియా మరియు టిబిల బాధ అధికంగా ఉంది. దేశవ్యాప్తంగా పోషకాహారలోపంతో అధిక జనాభాలో వ్యాధినిరోధకశక్తి తగ్గడం కూడా డెగ్యూ, చికెన్‌గున్యా, జపనీస్ ఎన్‌సిఫలైటిస్, ఇన్ఫ్లుయెంజా లాంటి ఉష్ణమండల వ్యాధులు ప్రబలి దేశ ఆరోగ్య అగ్నికి ఆజ్యం పోస్తున్నవి. ఔషధ నిరోధకత (డ్రగ్ రెసిస్టెన్స్) కలిగిన అంటువ్యాధుల కారణంగా ఏటా దేశంలో 58,000 శిశు మరణాలు జరుగుతున్నాయని నివేదిక బయట పెట్టింది. ఈ దశలో భారత ప్రభుత్వం సంక్రమణ వ్యాధుల నియంత్రణకు జాతీయ కార్యక్రమం పటిష్టంగా అమలు పరచాలి. ఇండియాతో పాటు బంగ్లాదేశ్ లాంటి పేద దేశాల్లో టిబి వ్యాధి వ్యాప్తి అధికంగా ఉంది. టిబి రోగులను సత్వరమే తొలి దశలోనే గుర్తించడం, సరైన వైద్యం అందించడం, వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరగాలి.

ఇండియాలో గత అర్థశతాబ్దంగా మలేరియా కేసులు తగ్గుముఖం పట్టడం, పేద రాష్ట్రాల్లో కేసులు నేటికీ బయట పడడం కూడా జరుగుతోంది. కరోనా విజృంభణతో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బలహీన పడడంతో ప్రజారోగ్య వ్యవస్థ మరియు మలేరియా నియంత్రణ చర్యలు కుంటుపడ్డాయి. దీనికి తోడుగా ఆంటీ-మలేరియల్ డ్రగ్స్ రెసిస్టెన్స్ పెరుగుట కూడా వ్యాధి కట్టడికి అడ్డు నిలుస్తోంది. ఈ సంక్లిష్ట పరిస్థితులను తట్టుకొని మలేరియా నియంత్రణకు నూతన మార్గాలను అన్వేషించాలి. ఇండియా లాంటి అధిక జనాభాగల అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సంక్రమిత మరియు అసంక్రమిత వ్యాధులను నిలువరించడం దేశానికి పెద్ద సవాలుగా నిలువనున్నది. మలేరియా మరియు టిబిల నివారణకు పరిసరాల పరిశుభ్రత, పోషకాహార లభ్యత, జీవన ప్రమాణాల పెరుగుదల, జనాభా నియంత్రణ, ఉపాధి కల్పన లాంటి చర్యలు సత్వరమే చేపట్టాలి. కరోనా వైరస్‌కు దూరంగా ఉంటూనే, సాధారణ జనజీవనాన్ని గడుపుతూ, మన చుట్టూ పొంచి ఉన్న ఇతర ప్రాణాంతక వ్యాధుల పట్ల జాగరూకతతో ఉంటూ అందమైన ఆరోగ్య భారతాన్ని నిర్మించుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ఆదిపురుష్‌లో సీతగా కృతిసనన్‌నా..లేక కీర్తి సురేశా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమా అంటే చాలు అందరి కళ్లు అటే చూస్తాయి. ప్రభాస్ కూడా అదే రేంజ్‌లో సినిమాలను ఎంచుకుంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో సలార్ సినిమా చేస్తూనే బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఓం రౌత్ డైరెక్షన్‌లో ఆదిపురుష్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం సినీ ప్రేమికులందరూ కూడా ఈ రెండు సినిమాల అప్‌డేట్‌ల కోసం ఎదురుచూస్తున్నారు. ఆదిపురుష్ సినిమా రామాయణ నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇందులో బాలీవుడ్ అగ్రహీరో సైఫ్ అలీ ఖాన్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. ఇక మరో ముఖ్య పాత్ర సీతగా కృతిసనన్ నటించనున్నారని వార్తలు వస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ పాత్రకు మరో హీరోయిన్ పేరు కూడా వినిపిస్తుంది. అమె ఎవరో కాదండీ.. మహానటి సినిమాతో మహానటిగా పేరుతెచ్చుకున్న కీర్తి సురేష్. తన అందం, అబినయంతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇప్పుడు ఆదిపురుష్ సీత పాత్రకు కీర్తి పేరు వినిపించడం హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎటువంటి క్లారిటీ లేదు. త్వరలోనే ఈ వార్తపై క్లారిటీ వస్తుందని టాక్ వస్తుంది.

# శ్యామ్ సింగరాయ్‌లో బెంగాలి నటుడు జిష్ను సేన్‌గుప్త




నాచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం నాని టక్ జగదీష్, శ్యామ్ సింగరాయ్ సినిమాలను తెరకెక్కిస్తున్నారు. ఇందులో టక్ జగదీష్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతుంది. మరొకటి శ్యామ్ సింగరాయ్ మాత్రం కలకత్తా బ్యాక్‌డ్రాప్ డ్రామాగా రూపొందుతోంది. ఈ సినిమా అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో నాచురల్ బ్యూటీ సాయి పల్లవి, కృతి శెట్టి హీరోయిన్ పాత్రల్లో నటిస్తున్నారు. అంతేకాకుండా మడోన్నా సెబాస్టియన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో నాగ వంశీ నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా చిత్రీకరణలో మరో విలక్షణ నటుడు పాల్గొన్నారు. ఈ మేరకు సినిమా మేకర్స్ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. అతడెవరో కాదు.. బెంగాలి నటుడు జిష్ను సేన్‌గుప్త. భీష్మ, అశ్వథామ వంటి సినిమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇప్పుడు ఇతడు శ్యామ్ సింగరాయ్ సినిమాలో నటించనున్నారన్న వార్త హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాలో సేన్‌గుప్త ఎటువంటి పాత్రలో కనిపిస్తారా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# బీజేపీ, టీఆర్ఎస్ రెండు తోడు దొంగలు

## కాంగ్రెస్ ఆస్తులు సృష్టిస్తే బిజెపి అమ్ముకుంటోంది

### మండిపడ్డ భట్టి, విహెచ్

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ):బీజేపీ, టీఆర్ఎస్ రెండు తోడు దొంగలేనని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆస్తులు సృష్టిస్తే.. బీజేపీ ప్రభుత్వం వాటిని అమ్మేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త ఉద్యోగాలు రాకపోగా.. ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని మండిపడ్డారు. తెలంగాణ తెచ్చుకున్నదే కొలువుల కోసం.. లక్ష 92 వేల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నా టీఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేయడం లేదన్నారు. నిరుద్యోగ భృతి విధి విధానాలు కూడా రూపొందించలేదని చెప్పారు. రెండు ప్రభుత్వాల నిర్వాకం వల్ల దేశం, రాష్ట్రంలో యువత నైరాశ్యంలోకి వెళుతోందని ధ్వజమెత్తారు. ఇదే సరైన సమయం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, టీఆర్ఎస్‌కు యువత బుద్ధి చెప్పాలని భట్టివిక్రమార్క పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వరంగ సంస్థలను, యూనివర్సిటీలను ప్రైవేట్‌పరం చేస్తే రిజర్వేషన్లు ఎలా? ఇస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని వీహెచ్ ప్రశ్నించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్ముకుంటున్నారని వీహెచ్ ధ్వజమెత్తారు. ఇదిలావుంటే రాష్ట్రంలో వరి కొనుగోలు కేంద్రాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జగిత్యాలలో డిమాండ్ చేశారు. కేంద్రాల నిర్వహణపై ప్రభుత్వం రోజుకో విధమైన ప్రకటన చేస్తూ రైతులను ఆందోళనకు గురిస్తోందన్నారు. సెంటర్లను నిర్వహించడమే కాకుండా రైతులకు స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. కేంద్రం తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చీకటి ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. పైకి కేంద్రంపై విమర్శలు చేస్తూ రాష్ట్రంలో కొత్త వ్యవసాయ చట్టాల అమలుకు అడుగులు వేస్తుండడాన్ని అందరూ గమనిస్తున్నారని చెప్పారు.

# కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న గవర్నర్ దంపతులు

విజయవాడ,మార్చి2(ఆర్ఎన్ఎ): రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులు మూడవ దశలో కరోనా వ్యాక్సిన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ కరోనా కో-వాక్సిన్ తీసుకున్నానని...అసలు ఇంజక్షన్ తీసుకున్నట్టే లేదని తెలిపారు. కరోనాను నియంత్రించడానికి వైద్య సిబంది ఎంతో కష్టపడుతున్నారన్నారు. కరోనాకు ప్రపంచమే వణికిపోయిన సందర్భాన్ని చూసామని తెలిపారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత బాగానే ఉన్నట్లు చెప్పారు. అందరూ వాక్సిన్ తీసుకోవాలని కోరుకుంటున్నానన్నారు. రెండో డోసు మార్చి 30 తర్వాత తీసుకోవాలని వైద్యులు సూచించారని గవర్నర్ హరిచందన్ తెలిపారు.

# ఎంపీ నందకుమార్ సింగ్ చౌహాన్ మృతికి రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ,మార్చి2: మధ్యప్రదేశ్‌లోని ఖండ్వా ఎంపీ నందకుమార్ సింగ్ చౌహాన్ కరోనాతో ఇవాళ మృతి చెందారు. ఆయన మృతి పట్ల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సంతాపం వ్యక్తం చేశారు. నందకుమార్ సింగ్ చౌహాన్ నైపుణ్యం ఉన్న నాయకుడు. గొప్ప పేరున్న ప్రజాసేవకుడు. మంచి వక్త అని కోవింద్ కొనియాడారు. ఖండ్వా పార్లమెంట్ నియోజకవర్గంతోపాటు మధ్యప్రదేశ్ అభివృద్ధికి ఆయన సమాంతరంగా కృషిచేశారని పేర్కొన్నారు. నంద్ కుమార్ సింగ్ కుటుంబానికి, మద్దతుదారులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీనియర్ బీజేపీ నాయకుడు, ఎంపీ నంద్ సింగ్ చౌహాన్ మృతికి ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సైతం సంతాపం తెలిపారు. నందకుమార్ సింగ్ చౌహాన్ గురుగ్రామ్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో ఈ ఉదయం కన్నుమూశారు. జనవరి 11న ఆయన అనారోగ్యానికి గురవడంతో వైద్యులు పరీక్షలు చేయగా కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో చౌహాన్ కొద్దిరోజులుగా వెంటిలెటర్‌పైనే ఉన్నారు.

# వామన్‌రావు హత్య కేసు సిబిఐకి అప్పగించాలి

### హత్యకు నిరసనగా లాయర్ల నిరాహారదీక్ష

జగిత్యాల,మార్చి2(ఆర్ఎన్ఎ): జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట న్యాయవాదులు నిరాహార దీక్ష చేపట్టారు. వామన్ రావు దంపతులను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

న్యాయవాదుల కోసం ప్రభుత్వాలు రక్షణ చట్టం తీసుకురావాలని... న్యాయవాదుల రక్షణ ప్రభుత్వాల బాధ్యత అని న్యాయవాదులు స్పష్టం చేశారు. హైకోర్టు న్యాయవాద దంపతుల దారుణ హత్యలపై ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు స్పందించాలని అన్నారు. వామన్‌రావు, నాగమణిల హత్యలను నిరసిస్తూ కోర్టు ఎదుట న్యాయవాదులు రిలే నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ హత్యలతో సంబంధం ఉన్న వారు బయటకు రావాలంటే సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిష్పాక్షికంగా దర్యాప్తు చేయటంలేదని, పోలీసుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతు న్నాయన్నారు. సీఎం స్పందించి ఈ కేసు విచారణ సిబిఐకి అప్పగించేలా విచారణకు ఆదేశించాలన్నారు.

# పాలమూరు అభిమానులతో షర్మిల భేటీ

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నేతలు, వైఎస్ అభిమానులతో ఆయన తనయురాలు వైఎస్ షర్మిల మంగళవారం సమావేశమయ్యారు. లోటస్‌పాండ్‌లోని తన నివాసంలో సమావేశమైన ఆమె మాట్లాడుతూ.. కోహినూర్ వజ్రం పుట్టిన జిల్లా పాలమూరు అన్నారు. కానీ నేడు వలసల జిల్లాగా మారిందని వాపోయారు. గల్ఫ్‌లో 150 మంది గల్లంతు అయ్యారన్న వార్త విన్నప్పుడు తన గుండె తరుక్కు పోయిందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఆరోగ్యశ్రీ కింద 2లక్షల మంది లబ్దిదారులు ఉన్నారని గుర్తు చేశారు. ప్రాజెక్టులలో 80 శాతం తన తండ్రి రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే పూర్తి చేశారన్నారు. భీమ, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల సాగర్ ఇంకా ఎందుకు పూర్తి చేయలేక పోయారని ప్రశ్నించారు.

# ముద్ర రుణాల్లో తెలంగాణకు అన్యాయం

### నిర్మలా సీతారామన్‌కు వినోద్ లేఖ

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): ముద్ర రుణాల మంజూరులో తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపుతోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. ముద్ర రుణాల మంజూరులో బీజేపీ పాలిత రాష్ట్రాలకే కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విమర్శించారు. ఈ విషయంలో తెలంగాణకు న్యాయంచేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన 68 లక్షల మందికి ఇవ్వాల్సి ఉండగా.. 40.9లక్షల మందికే ఇచ్చారని, మిగతా 28 లక్షల మందికి రుణాలు మంజూరు చేయాల న్నారు. రుణాల లక్ష్యాలను బ్యాంకుల వారీగా నిర్దేశిరచి అమలు చేయాలని, రాష్ట్రంలో అర్హులైన చిరు వ్యాపారులు, నిరుద్యోగులకు ముద్ర పథకం కింద వెంటనే వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని కోరారు

# నాటుకోళ్ల మృతితో బర్డ్‌ఫ్లూ అనుమానం

పెద్దపల్లి,మార్చి2(ఆర్ఎన్ఎ): జిల్లాలో వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాల్వ శ్రీరాంపూర్‌లో నాలుగు వేల నాటు కోళ్లు అకస్మత్తుగా మృతి చెందడం జిల్లాలో కలకలం సృష్టించింది. బర్డ్ ఫ్లూ సోకిన కారణంగానే కోళ్లు చనిపోయినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. ఉదయం పూట దాణా తిన్న తర్వాత రెండు గంటల్లోనే నాలుగు వేల కోళ్లు మృతి చెందాయి. ఎండల వేడా, లేక మరేదైనా కారణంతో చనిపోయాయా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కోళ్ల మీద విష ప్రయోగం జరిగిందేమో అన్న అనుమానం కూడా వ్యక్తమవుతోంది.

# బిజెపి గెలిస్తే కెటిఆర్ రాజీనామా చేస్తారా

### మీడియా సమావేశంలో ఎన్వీ ఎస్ ప్రభాకర్

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వం ఏడేళ్ళ పనితీరుకు ఎమ్మెల్సీ ఎన్నికలు రెఫరెండం బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతే కేసీఆర్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే.. కేటీఆర్ రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటారా అని ప్రశ్నించారు. ఓవైసీ, కేటీఆర్‌లు ప్రొఫెసర్ నాగేశ్వర్ కోసం పనిచేస్తోంటే.. మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డిలు వాణీదేవి గెలుపు కోసం పనిచేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నిక తర్వాత టీఆర్ఎస్‌కు ప్రజలు వీఆర్ఎస్ ఇవ్వటం ఖాయమన్నారు. ఏమి చెప్పి ఓట్లడగాలో టీఆర్ఎస్ పెద్దలకు అర్థం కావటం లేదన్నారు. టీఆర్ఎస్‌లో గందరగోళం నెలకొందని.. రాంచందర్ రావు చర్చలకు రమ్మంటే కేటీఆర్ పారిపోయాడన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కెటిఆర్ ,అడ్వకేట్‌ల హత్య జరిగిన తర్వాతనైన వాళ్ళ కుటుంబ సభ్యులకు ఎందుకు పరామర్శకు వెళ్ళలేదన్నారు.

# వాహనతనిఖీల్లో గంజాయి పట్టివేత

ఆదిలాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఆదిలాబాద్ సమీపంలోని కచ్కంటి వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆదిలాబాద్‌కు చెందిన ఉస్మాన్, బల్వంత్, పరమేశ్వర్ అనే వ్యక్తులు గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. విజయవాడ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా 30 సంచుల్లో 60 కిలోల గంజాయిని తరలిస్తున్నారు. వీటి విలువ సుమారు రూ. 3 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరాలను వెల్లడించారు.

# వట్టిమల్ల కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం



రాజన్న సిరిసిల్ల, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల కోనరావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా అధ్వర్యంలో వట్టిమల్ల గ్రామంలో నూతన గ్రామ కమిటి వేయడం జరిగింది అధ్యక్షునిగా లక్కం కిషోర్ ఉపాధ్యక్షులు చెప్యాల పెద్ది రాజు ప్రధానకార్యదర్శి కొమ్ము శ్రీకాంత్ ప్రచార కార్యదర్శి గ్యారే రాములు కోశాధికారి దీటి దేవయ్య ముఖ్య సలహాదారులుగా జవ్వాజి పుంగం గౌడ్ దాదే సత్తయ్య కార్యవర్గ సభ్యులు గా గంగారాం నాగరాజు కొమ్ము అనందం చెప్యాల. రాజు గాజుల చిన్న నారాయణ ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు చెపూరి గంగాధర్ గదిపెల్లి ఎల్లయ్య ముదం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఐఎం 63వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### -కరీంనగర్ దారుస్సలాంలో జెండా ఆవిష్కరించిన గులాం అహ్మద్ హుస్సేన్




రాజన్న సిరిసిల్ల, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి):ఏఐఎంఐఎం పార్టీ 63వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం కరీంనగర్ దారుస్సలాంలో ఆపార్టీ ఘనంగా నిర్వహించారు. ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. నినాదాలు చేసి మిఠాయిలు పంచారు.

ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ 1957లో ముస్లింలు అణచివేతకు గురయ్యే విపత్కర పరిస్థితుల్లో స్వర్గీయ అబ్దుల్ వాహెద్ ఒవైసీ స్థాపించిన పార్టీని ఆయన కుమారుడు హైదరాబాద్ మాజీ ఎంపీ స్వర్గీయ సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ పార్టీ నిర్మాణం, విస్తరణకు కృషి చేశారన్నారు. హైదరాబాద్ లోని ఫీసల్ బండ ఏరియాలో తొలి బహిరంగ సభ నిర్వహించి పార్టీ విధి విధానాలను ప్రకటించారని చెప్పారు. 63 సంవత్సరాల ఎంఐఎం రాజకీయ జైత్రయాత్రలో ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ వాటిని పటిష్టంగా ఎదుర్కొంటూ, ఒకప్పుడు హైదరాబాద్ జిల్లాకే పరిమితమైన ఎంఐఎం పార్టీని నేడు తమ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ పట్టుదలతో జై భీమ్.. జై మీమ్ నినాదాన్ని భుజాన వేసుకొని, దళిత, బహుజన, సెక్యులర్ శక్తులను కూడ గట్టుకొని నేడు దేశవ్యాప్తంగా కార్యకలాపాలు విస్తరించి బీజేపీ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తిగా మార్చడంలో సఫలీకృతమయ్యారని పేర్కొన్నారు.

యావత్తు దేశ ప్రజలు అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి సంబంధించిన దళిత, ముస్లింల ప్రతి అంశాన్ని భుజానికెత్తుకొని మతతత్వ బీజేపీ అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తున్న ఘనత అసదుద్దీన్ ఒవైసీకే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, సహాయ కార్యదర్శి సయ్యద్ మోయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, మహమ్మద్ శర్ఫుద్దీన్, నాయకులు ఆతిన, అలిబాబా, అజహర్ దబీర్, ఖమరుద్దీన్, అజీముల్లాహ్ ఖాన్, ఇబ్రహీం, సాజిద్ మాజిద్, షోయబ్‌ఉల్లాహ్ ఖాన్, హాఫీజ్ ఖాలీద్,షేక్ అయ్యుబ్, షాకిర్ నహ్విఅన్నే మల్ల సురేష్ ,తండ్ర శంకర్ బాబు, కల్లెపల్లి బాలరాజు , తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా సరోజినీ నాయుడు వర్ధంతి వేడుకలు




రాజన్న సిరిసిల్ల, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి): భారత కోకిల,ప్రముఖ స్వతంత్ర భారత సమరయోధురాలు సరోజిని నాయుడు 72 వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికృర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా )గా ప్రసిద్ధి చెందిన సరోజినీ నాయుడు గొప్ప కవయిత్రి, స్వాతంత్ర్య సమరయోధురాలు. మహిళలు ఏ రంగంలోనూ తీసిపోరని నిరూపించిన వీరనారని గుర్తు చేశారు, అనుకున్నది నిర్మోహమాటంగా చెప్పగలిగే ధీశాలి. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న మహిళల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసిన వారిలో సరోజినీనాయుడు ప్రముఖులని, కవిత్వంలో మాధుర్యాన్ని కురిపించి భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా) గా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారని,భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా స్వతంత్ర భారతదేశపు మొదటి మహిళా గవర్నర్ గా పనిచేసిన ఆమె రాజకీయాల్లో మహిళలకు అత్యున్నత స్థానం సాధ్యమే అని నిరూపించారన్నారు,మహిళల సమస్యలపై ,అంటరానితనంపై పోరాటం చేసిన సరోజినీ నాయుడు హిందూ ముస్లిం భాయి భాయి అంటూ సఖ్యతను చాటారని అమ్మ నాన్న ల అక్షర జ్ఞానాన్ని ,సాహిత్యాభిరుచిని పుణికి పుచ్చుకున్న సరోజినీ నాయుడు చిన్నతనంలోనే ఉర్దూ,తెలుగు, ఆంగ్లం ,పర్షియన్, బెంగాలీ భాషలు అనర్గళంగామాట్లాడే వారన్నారు, పిబిషెల్లి కవిత్వాన్ని ఆమె చాలా ఇష్టపడేదని . మహిళల విద్య పై అనేక ఆంక్షలు ఉన్న ఆరోజుల్లోనే తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సరోజినీ ఉన్నత విద్యను అభ్యసించిందని . ఆమె తెలివితేటలకు ఆశ్చర్య పడిన నిజాం నవాబు ఆమెను విదేశాలకు పంపాడు. 1898 వరకు ఇటలీ ,స్విట్జర్లాండ్ లో ఉండి అపారమైన విజ్ఞానాన్ని సంపాదించిన ఆమె ఎందరో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రచయితల కవిత్వాలు, గ్రంధాలు చదివారని, ఎన్నో కవితలను రాసి విదేశీయుల ప్రశంసలను అందుకున్నారని, మహిళల విద్య కోసం ,అంటరానితనం నిర్మూలన కోసం సరోజినీ రాజీలేని పోరాటం చేసిన ఆమె సాహిత్యంలోనూ విశేషకృషి చేశారన్నారు, ఆమె సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం సరోజిని నాయుడు జన్మదినం ఫిబ్రవరి 13న జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించింది

. మహిళా చైతన్యానికి, స్వతంత్ర వ్యక్తిత్వానికి ప్రతీకగా ,మహిళా విద్య కోసం, హిందూ ముస్లింల మధ్య సోదరభావం కోసం పనిచేసిన సరోజినీ నాయుడు స్ఫూర్తితో నేటి మహిళలు ముందుకు సాగాలని, రాజకీయ రంగంలో తమ ప్రతిభను చాటుకోవాలని పేర్కొన్నారు,

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడారి నరేష్, ర్యాకం రవి ,బండ శంకర్ ,రొండి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు,

# 8 నుంచి ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ,మార్చి2(ఆర్ఎన్ఎ): ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీలను మంత్రివర్గం ఖరారు చేసింది. ఈనెల 8 నుంచి 16వ తేదీ వరకూ బ్జడెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఒక ట్వీట్‌లో తెలిపారు. 8వ తేదీ నుంచి బ్జడెట్ సమావేశాలు ఉంటాయని, కోవిడ్-10 నిబంధనలు అమల్లో ఉంటాయని ఆయన తెలిపారు. 2021-22 బ్జడెట్‌ను ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. ఆరోగ్యం, విద్య, మౌలిక వసతుల కల్పన, నీటి సరఫరా వంటి రంగాలపై బ్జడెట్‌లో ప్రధానంగా దృష్టి సారించనున్నట్టు తెలుస్తోంది. కొత్త పన్నులు ఉండే అవకాశాలు కూడా లేవంటున్నారు. 2020-21లో రూ.65,000 కోట్ల బ్జడెట్‌ను ప్రభుత్వం సమర్పించింది. అంతకు ముందు సంవత్సరం కంటే 10 శాతం బ్జడెట్ కేటాయింపులు పెంచింది.

# సంక్షేమ వసతి గృహంలో శానిటేషన్



రాజన్న సిరిసిల్ల, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి): చందుర్తి ప్రభుత్వ ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో మంగళవారం శానిటేషన్ చేశారు, విద్యార్థులకు కరోనా వ్యాధి సోకకుండా ముందస్తుగా సంక్షేమ వసతి గృహాదికారి రవీంద్ర స్వామి ఆధ్వర్యంలో హాస్టల్లో గదులు తో పాటు పరిసర ప్రాంతాలలో, స్నానపు గదులు, మరుగుదొడ్ల లో శానిటేషన్ చేశారు,6,7,8తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వార్డెన్ రవీంద్రస్వామి తెలిపారు, గ్రామ సర్పంచ్ సిరికొండ ప్రేమలతో, పాలకవర్గం ఆధ్వర్యంలో శానిటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com